



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

సోమవారం 29, సెప్టెంబర్ 2025


# భద్రాద్రిలో ధర్మయుద్ధం సక్సెస్

- లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలి.
- బిడ్జి సెంటర్ నుండి జూనియర్ కాలేజ్ గ్రౌండ్ వరకు భారీ ర్యాలీ.
- ధర్మ యుద్ధ మహాసభకు తరలివచ్చిన 6వేల మంది
- ఆదివాసీల ఐక్యత వర్ధిల్లాలి..
- గిరిజన హక్కులను పరిరక్షించుకుందాం...
- గిరిజన సంఘాల జేపీసీ నాయకులు..



2 లో..



భద్రాచలం ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్) - ఎస్టీ జాబితానుండి లంబాడీలను తొలగించాలని తమ హక్కుల కోసం యావత్తు గిరిజన జాతి సమరశీల పోరాటాలు నిర్వహించాలని గిరిజన జేపీసీ నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం భద్రాచలం పట్టణ కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ గ్రౌండ్ లో ధర్మ యుద్ధం మహాసభ నిర్వహించారు.

# ఒక్కొక్క పువ్వేసి చందమామ ఒక్క ఝాములాయె చందమామ





- నేడే సద్దుల బతుకమ్మ
- పోయిరావమ్మా..బంగారు గౌరమ్మ

## భగత్ సింగ్ శాస్త్రీయ ఆలోచనలు నేటితరానికి స్ఫూర్తి

- దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన అమరులను విస్మరిస్తున్న కేంద్రం
- దేశ రక్షణకోసం వామపక్ష, ప్రగతిశీల, లౌకిక, ప్రజాస్వామిక శక్తులు ఏకంకావాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా
- సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా భగత్ సింగ్ 118వ జయంతి

2 లో..



## నేడు ఏదులాపురం మున్సిపాలిటీలో మంత్రి పొంగులేటి పర్యటన



2 లో..

# 33 కెవి నూతన విద్యుత్ లైన్ ప్రారంభం

- ఇకపై అంతరాయం లేని విద్యుత్ సరఫరా
- జిల్లా విద్యుత్ ఎస్ఈ ఇనుగుర్తి శ్రీనివాసచారి



బోనకల్, సూర్య (మేజర్ న్యూస్): విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా తగు నూతన సంస్కరణలు చేపట్టామని జిల్లా సూపరిండెంట్ ఆఫ్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాస చారి ఆదివారం తెలిపారు.



2 లో..



సూర్య
సోమవారం 29, సెప్టెంబర్ 2025

# ఒక్కొక్క పువ్వేసి చందమామ..ఒక్క ఝామములాయే చందమామ



మణుగూరు ఆర్‌సి,సూర్య (మేజర్‌న్యూస్)– బతుకమ్మ పండుగ తెలంగాణాకు సంభందించిన ఒక సాంస్కృతిక ఆధ్యాత్మిక ప్రాముఖ్యత కలిగిన పూల పండుగ. సద్దుల బతుకమ్మ అనేది తెలంగాణలో జరిగే బతుకమ్మ పండుగలో చివరి రోజు జరుపుకునే అత్యంత ముఖ్యమైన ఘట్టం. అందరికంటే ఎత్తైన బతుకమ్మను తీర్చిదిద్ది గౌరమ్మను పూజించి వివిధ రకాల నైవేద్యాలు సమర్పించి ఆడపడుచులంతా ఒకచోటకు చేరి భక్తి శ్రద్ధలతో ఆటపాటలతో ఆనందంగా జరుపుకునే అతి పెద్ద పూల పండుగ.ఇది స్త్రీత్వం,ప్రకృతి సౌందర్యం, స్త్రీల ఆరోగ్యం, శ్రేయస్సు భూమి,నీరు మానవుల మధ్య అంతర్లీన సంబంధాన్ని సూచిస్తుంది.ఈ పండుగను గౌరీదేవిని స్తుతిస్తూ, రంగు రంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేసే అతి పెద్ద పూల పండుగ సద్దుల బతుకమ్మ. బతుకమ్మ అంటే జీవితానికి వచ్చిన తల్లి దేవత అని అర్థం.తొమ్మిది రోజుల పాటు జరిగే ఈ పండుగ ఆశ్వయుజ మాసంలో మహాలయ అమావాస్య రోజున ప్రారంభమై చివరి రోజు సద్దుల బతుకమ్మ రోజు ముగుస్తుంది.సద్దుల బతుకమ్మ రోజు ఐదు రకాల నైవేద్యాలను గౌరమ్మకు సమర్పిస్తారు.ముందుగా రాగి పళ్ళెంలో ఆకులు వేసి దానిపై పసుపు,కుంకుమ వేస్తారు.ముందుగా గునుగు పువ్వులను మొదటగా పేర్చుతారు.తర్వాత బంతిపూలు, చామంతి పూలు ఇలా అనేక రకాల రంగు రంగుల పూలతో బతుకమ్మను పేర్చుతారు.

–ఐదు రకాల నైవేద్యాలు

సద్దుల బతుకమ్మ రోజున ఐదు రకాల నైవేద్యాలు పెడతారు.బెల్లం,నెయ్యి గోధుమ పిండితో చేసే మాలీదా లడ్డూలు.. నూనెలో వేయించిన నువ్వులను బెల్లంతో కలిపి చేసే నువ్వుల సద్ది..అటుకులను బెల్లంతో కలిపిచేసే అటుకుల సద్ది...కొత్తగా వచ్చిన ధాన్యంతో చేసే ధాన్య సద్ది..బెల్లం, నువ్వులు, పప్పులు, ధాన్యాలతో చేసే మిశ్రమ సద్ది ఈ నైవేద్యాలు పెడతారు.

**–మణుగూరులో సద్దుల బతుకమ్మ సందడి**

సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా మణుగూరు పట్టణం సందడిగా మారింది.బతుకమ్మలకోసం మార్కెట్లో పూల జాతరను తలపిస్తోంది.ఆడపడుచులను ఆకట్టుకునే విధంగా రంగు రంగుల పూల అంగడులు భారీగా వెలిశాయి. గునుగు, తంగేడు, పెద్ద తంగేడు,టేకు,బంతిపూలు, చామంతి పూలు ఇలా అనేక రకాల పూలు అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయి.

# భగత్ సింగ్ శాస్త్రీయ ఆలోచనలు నేటితరానికి స్ఫూర్తి



కొత్తగూడెం ఆర్‌సి,సూర్య (మేజర్ న్యూస్)– దేశ ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలించి స్వాతంత్రోద్యమంవైపు నడిపించిన భగత్ సింగ్ నేటి తరానికి స్ఫూర్తి అని, అయన శాస్త్రీయ ఆలోచనల ఆచరిస్తూ యువత మేల్కొనాల్సిన అవసరం ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్‌లో ఆదివారం భగత్ సింగ్ 118వ జయంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత భగత్ సింగ్ చిత్ర పాఠానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం జరిగిన సమావేశంలో సాబీర్ పాషా మాట్లాడుతూ లెనిన్ ఆలోచనలను పుణికిపుచ్చుకుని జాతీయోద్యామాలను నడిపించాడని, భగత్ సింగ్ తన రచనలలో 'నేను నాస్తికుడిని ఎందుకు?' వంటి వ్యాసాల ద్వారా కేవలం దేశభక్తి మాత్రమే కాదు, శాస్త్రీయ దృక్కోణం, సామాజిక న్యాయం, సమానత్వం పట్ల తన కట్టుబాటు స్పష్టంగా తెలియజేస్తాయన్నారు.తాను ఉరికంబం ఎక్కేముందు సైతం లెనిన్ రచనల చదివేందుకు అవకాశం ఇవ్వాలని కోరిన నికార్సైన దేశభక్తుడని అన్నారు. స్వతంత్ర పోరాటంతో ఎలాంటి సంబంధం లేని వ్యక్తులను కేంద్రం దేశభక్తులుగా చిత్రీకరిస్తూ దేశంకోసం ప్రాణాలర్పించిన వారిని నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. మోడీ పాలన నాటి బ్రిటీష్ తెల్లదొరల, రజాకార్ల పాలనను తలపిస్తోందని, చట్టసభల్లో ఉన్న మందబలంతో కార్మిక, ప్రజా వ్యతిరేక చట్టాలను తీసుకువస్తూ నిరంకుషపాలనను కొనసాగిస్తున్నారని, మరోవైపు ప్రజలు నిర్మించుకున్న 400కు పైగా ప్రభుత్వ సంస్థలను ఆదానీ, అంబానీలాంటి కుభేరులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. మోడీ తీరుతో దేశ సమైక్యత, సమగ్రతలకు ప్రమాదం ఏర్పడిందని, ప్రమాదకర పాసిస్టు నిరంకుశ, హిట్లర్ తరహా పాలనను కొనసాగిస్తున్న పరిస్థితిలో నాటి అమరవీరులు భగత్ సింగ్‌ను ఆదర్శంగా తీసుకొని దేశ ప్రజలు స్వదేశీ పాలకులపై తిరిగబడాలని, అదే ఆయనకిచ్చే నిజమైన, ఘనమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస, కంచర్ల జమలయ్య, జి వీరాస్వామి, జిల్లా సమితి సభ్యులు వంగ వెంకట్, రత్నకుమారి పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత కాక లక్ష్మయ్య మృతి

**–బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా,**

**మాజీ ఎమ్మెల్యే మెచ్చా సంతాపం**



చంద్రుగొండ,సూర్య (మేజర్ న్యూస్)–బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత కాక లక్ష్మయ్య (65)ఆదివారం గుర్రాయిగూడెం గ్రామంలోని తన నివాసంలో ఉదయం గుండెపోటుకు గురై మృతి చెందారు.లక్ష్మయ్య మరణ వార్త తెలుసుకున్న మండల బిఆర్ఎస్ నాయకులు హుటాహుటిన గుర్రాయిగూడెం గ్రామం వెళ్లి లక్ష్మయ్య భౌతికకాయాన్ని సందర్శించి నివాళు లర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులు పరామర్శించారు. కాకా లక్ష్మయ్య మరణ వార్త తెలుసుకున్న అశ్వరావుపేట మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వెంటనే వారి కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.నివాళులర్పించిన వారిలో జిల్లా నాయకులు మేడ మోహన్ రావు, సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, రైతు సమన్వయ సమితి మాజీ సభ్యులు నరుకుల్ల వాసు, మాజీ సర్పంచ్లు పొండ్ల అంజన్ రావు, పూసం వెంకటేశ్వర్లు, కలం ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఎస్కె జాఫర్, ఉపసర్పంచ్లు బానోతు బాల్, పద్దం వెంకటరమణ, కొమ్మినేని చిన్న లక్ష్మణరావు, శీలం సీతారామిరెడ్డి, రమేష్, శీలం రమేష్ రెడ్డి, జంగా నాగిరెడ్డి, చలవాది రామారావు, జానకి రాములు, గోదా నాగేశ్వరరావు, గోదా నవీన్, పిల్లి వెంకటేశ్, తదితరులు నివాళులు అర్పించారు.

## భద్రాద్రి లో ధర్మ యుద్ధం సక్సెస్



ధర్మ యుద్ధ మహాసభ కు వాజేడు వెంకటాపురం చర్ల దుమ్మగూడెం భద్రాచలం వివిధ మండలాల ఏజెన్సీ ప్రాంతాల 6వేల మంది పైచిలుకు గిరిజనులు భద్రాచలం చేరుకున్నారు.ఈ నేపథ్యంలో బ్రిడ్జి సెంటర్ నుండి ప్రారంభమైన ర్యాలీ ఉదయ భాస్కర్ థియేటర్ వయా అంబేద్కర్ సెంటర్ నుండి పాత కూరగాయల మార్కెట్ మీదుగా ప్రభుత్వ జూనియర్ కాలేజీ గ్రౌండ్ లో ఏర్పాటు జరిగిన ధర్మ యుద్ధ సభ వద్దకు భారీ ర్యాలీతో చేరుకుంది.ధర్మ యుద్ధ మహాసభలో జేఏసీ నాయకులు మాట్లాడారు.గిరిజన హక్కులు పరిరక్షణ కోసం ఆదివాసీల హక్కుల కోసం తిరుగుబాటు తప్పదని గిరిజన జెఏసి సంఘాల నాయకులు అన్నారు.లంబాడీల విధానంకు వ్యతిరేకంగా గిరి బిడ్డలను సంఘటితంగా చేయాలని పేర్కొన్నారు.రాజ్యాంగబద్ధంగా గిరిజనులకు రావలసిన హక్కులు మైదానం ప్రాంతంలో బీసీలుగా ఉన్న లంబాడీలు అనుభవిస్తున్నారని, వారిని ఎస్టీ జాబితా నుండి వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు.. దశాబ్దాల కాలం నాటి నుండి ఏజెన్సీలో అటవీ ప్రాంతాల్లో కొండ కోనల్లో జీవిస్తున్న ఆదివాసీలు హక్కులను లంబాడీలు బలహీన పరుస్తున్నారని అన్నారు.రాజ్యాంగాన్ని రాజ్యాంగ వ్యవస్థలను ఆదివాసీల హక్కులను ప్రజాస్వామ్య హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత ఏజెన్సీ గిరిజనులపై ఉందని తెలియజేశారు.మైదాన ప్రాంతం నుండి వలస వచ్చిన లంబాడీలు గిరిజనులను మోసం చేస్తున్నారని లంబాడీలకు వ్యతిరేకంగా ఆదివాసీలు హక్కుల కోసం బలమైన ఉద్యమాలకు సిద్ధంకావాలని అన్నారు.లంబాడీలను గిరిజన జాబితా నుండి తొలగించే అంతవరకు అందరిని కలుపుకొని బలమైన ఐక్య పోరాటాలు చేయాలన్నారు. రాజ్యాంగబద్ధంగా వచ్చిన ఫలాలను ఆదివాసీలు కాపాడుకోవడానికి ఐక్యతంగా పోరాటాలు చేసి కాపాడుకోవాలని పేర్కొన్నారు.

## నేడు ఏదులాపురం మున్సిపాలిటీలో మంత్రి పొంగులేటి పర్యటన

**– ఈనాడు–ఈటీవీ ఆధ్వర్యంలో నిర్మించనున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు శంకుస్థాపన**

ఖమ్మం సూర్య బ్యూరో: తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఏదులాపురం మున్సిపాలిటీలో సోమవారం పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా లెక్చరర్స్ కాలనీ (నడిమితండా)లో నూతనంగా ఈనాడు – ఈటీవీ ఆధ్వర్యంలో నిర్మించనున్న జలగం నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఉదయం 9గంటలకు ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేయనున్నారు. కావున స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరు కావాల్సిందిగాతుంబూరు దయాకర్ రెడ్డి

మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ కోరారుఖం

## 33 కెవి నూతన విద్యుత్ లైన్ ప్రారంభం



మధిర 132 కెవి సబ్ స్టేషన్ నుండి బోనకల్ విద్యుత్తు సబ్ స్టేషన్ కు సరఫరా అవుతున్న విద్యుత్ లో అంతరాయం ఏర్పడితే ప్రత్యామ్నాయంగా పెద్దగోపతి 132 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ నుండి రావినూతల సబ్ స్టేషన్ వరకు నూతన విద్యుత్ లైన్ ను ఏర్పాటు చేశారు. దీంతోపాటు రావినూతల సబ్ స్టేషన్ లో నూతన బ్రేకర్స్ ను ఏర్పాటు చేశారు. ఇట్టి నూతన విద్యుత్ లైన్లను జిల్లా విద్యుత్ ఎస్ ఈ శ్రీనివాసచారి ప్రారంభించారు. మధిర నుండి రావినూతల సబ్ స్టేషన్ వరకు సరఫరా అయ్యే విద్యుత్తులో అంతరాయం ఏర్పడినప్పుడు నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ లైన్ ద్వారా పెద్దగోపతి సబ్ స్టేషన్ నుండి రావినూతల సబ్ స్టేషన్ కు విద్యుత్ సరఫరా అయ్యేలా ఏర్పాటు చేశారు. రావినూతల ఉప కేంద్రం నుండి జానకిపురం మోటమర్రి సిరిపురం ఉప కేంద్రాల పరిధిలోని గ్రామాలకు నిరంతరం విద్యుత్ సరఫరా అందించేలా సుమారు రూ.70 లక్షల వ్యయంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా డివిజన్ డి ఈ బండి శ్రీనివాసరావు, సబ్ డివిజన్ ఏడిఈ కిరణ్ కుమార్, ఏఈ లు మనోహర్, సాయికుమార్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ సంజ్ఞా భాషా దినోత్సవ వేడుకలు





**కొత్తగూడెం ఆర్‌సి, సూర్య (మేజర్‌న్యూస్)–** అంతర్జాతీయ సంజ్ఞా భాషా దినోత్సవ వేడుకలు ఐ.డి.ఓ.సి. కలెక్టరేట్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లేనిన కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ సంకేత భాష పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా సంక్షేమ అధికారిణి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సొసైటీలో బధిరులు ఎదుర్కొంటున్న సమస్యలు, విద్యా, ఉద్యోగాలలో బధిరులకు న్యాయం జరిగేలాగా చూస్తామని, అర్హులైన అందరికీ సహాయ ఉపకరణాలు అందిస్తామని, వారి సమస్యలు ఏమున్నా గాని తెలియజేసినట్లయితే జిల్లా కలెక్టర్, వికలాంగుల,



వయో వృద్ధుల సంక్షేమశాఖ డైరెక్టర్‌కు సమస్యలను వివరించి సమస్యలు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బదిరుల సంఘం జిల్లా అధ్యక్షుడు రామలింగారెడ్డి మాట్లాడుతూ బదిరులు ఎక్కడికి వెళ్లినా సంకేత భాష విషయంలో తమ సమస్యను పక్క వారికి చెప్పుకోలేక బాధలు పడుతున్నారని, అధికారులు అందరికీ సైగల భాష పై అవగాహన కల్పించాలని, రవాణా శాఖ ద్వారా బధిరులకు డ్రైవింగ్ విషయంలో లైసెన్స్ మంజూరు చేపించాలని, వికలాంగుల నియామకాలు రిజర్వేషన్లను భర్తీ చేయాలని పేర్కొన్నారు. బధిరులకు కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని, మహిళలకు కుట్టుమిషన్ , కంప్యూటర్ శిక్షణలు ఇప్పించడానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బధిరుల సంఘం అధ్యక్షుడు అనిల్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్ కిషన్, ఖమ్మం జిల్లా అసోసియేషన్ ఆఫ్ డెఫ్ అధ్యక్షుడు వీరస్వామి, సెక్రటరీ మహేష్ కుమార్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బదిరుల సంఘం సెక్రటరీ ఇంతియాజ్ ఖాదర్, వైస్ ప్రెసిడెంట్ లక్ష్మీ ప్రసన్న ప్రియ, అనువాదకులు అంకిత, కార్యాలయ సిబ్బంది నరేష్ , ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# రెజ్లింగ్ శిక్షణలో ఉత్సాహంగా పాల్గొంటున్న బాల, బాలికలు

**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆమెచూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 21 తేదీ నుండి 3 ఇంక్లైన్ లోని తెలంగాణ క్రీడ మైదానంలో ప్రారంభమైన రెజ్లింగ్ శిక్షణ శిబిరం లో జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన 30 మంది బాల,బాలికలు ప్రతిరోజు ఉదయం సాయంత్రం ఎంతో ఉత్సాహంతో పాల్గొంటున్నారు. వీరిలో గతంలో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో సైతం ప్రతిభ కనబరిచి పత కాలు గెలుపొందిన క్రీడాకారులు పాల్గొనడం విశేషం. త్వరలో జరగనున్న స్కూల్ గేమ్స్ , సీఎం కప్, పలు అసోసియేషన్ లు నిర్వహించే రెజ్లింగ్ పోటీలలో సత్తా చాటి పతకాలు గెలుపొందేందుకు ఈ శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ శిక్షణ లో పాల్గొంటున్న క్రీడాకారులు పోటీలలో



ప్రతిప కనబరిచి పతకాలు గెలుపొందేందుకు ఈ శిక్షణ శిబిరం ఎంతో గానో దోహదపడుతుందని అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి .కాశీ హుస్సేన్ పేర్కొన్నారు. జాతీయ సీనియర్ క్రీడాకారిని నిహారిక కోచ్ గా వ్యవహరిస్తూ కొనసాగుతున్న ఈ శిబిరం



మరొక 5 రోజులపాటు కొనసాగుతున్నట్లు కాశీ హుస్సేన్ తెలిపారు ఈ శిబిరం నిర్వహణకు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ జిల్లా క్రీడాధికారి యం పరంధామరెడ్డి, జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు నాగ సీతారాములు ప్రోత్సాహాన్ని అందిస్తున్నట్లు కాశీ హుస్సేన్ పేర్కొన్నారు.

# దమ్మపేట జడ్పిటిసి యస్‌టీ రిజర్వేషన్

## నిరాశ చెందిన కాంగ్రెస్ నాయకుడు ముళ్ళపూడి..





దమ్మపేట, సూర్య(మేజర్‌న్యూస్)– ప్రజా సంక్షేమం కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి తెలంగాణ ఉద్యమంలో ప్రత్యేక భూమిక పోషించిన మండల కాంగ్రెస్ నాయకులు, సేవ రత్న అవార్డు గ్రహీత ముళ్ళపూడి వెంకటేశ్వరరావు బీసీ రిజర్వేషన్ అయితే జడ్పిటిసిగా పోటీ చేయాలనే దృఢ సంకల్పంతో ఆశించిన విషయం తెలిసిందే. కాగా శనివారం వెలువడిన జడ్పిటిసి ఎంపిటిసి రిజర్వేషన్ల జాబితాలో దమ్మపేట జడ్పిటిసి ఎస్టి మహిళ కావడంతో ముళ్ళపుడికి నిరాశ మిగిలింది. స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణకు విశ్వాస పాత్రుడిగా గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణను గెలిపించడానికి అలుపెరగని కృషిచేసి జారే గెలుపుకు ఆయన వంతు సహకారం అందించి జారే గెలుపే లక్ష్యంగా పనిచేసిన కాంగ్రెస్ నాయకుడు ముళ్ళపూడికి జడ్పిటిసికి ఎస్టీ రిజర్వేషన్ ఖరారు అవడంతో గట్టి ఎదురు దెబ్బ తగిలింది. ఈ క్రమంలోనే శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఆశీస్సులు మెండుగా ఉన్నప్పటికీ జడ్పిటిసి గా పోటీ చేసే అవకాశం లేకపోవడంతో ముళ్ళపూడి అభిమానులు నిరాశ చెందుతున్నారు. నిత్యం ప్రజలలో ఉండి పలు ప్రజాసేవ కార్యక్రమాలు నిర్వహించే ముళ్ళపూడికి ఆశించిన రీతిలో జడ్పిటిసి దక్కకపోవడంతో ఆయనతో పలు సేవా కార్యక్రమాలు చేయించుకున్న ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ దిశలోనే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసే పలు సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లడానికి నిత్యం కృషి చేసే ముళ్ళపూడి వెంకటేశ్వరావు లాంటి నాయకుడు ప్రజా ప్రతినిధిగా ప్రజల మధ్యన ఉండాలంటూ పలువురు అభిప్రాయపడుతున్నారు.



# ప్రజావాణి రద్దు

**–జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్.**



కొత్తగూడెం ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్)–జిల్లాలో జెడ్పీటీసీ, ఎంపీపీ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో అధికారులు నిమగ్నమై ఉండుటవలన, సోమవారం జరగవలసిన ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయబడినది అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ వినతిపత్రాలు, దరఖాస్తులు, ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ కార్యాలయం ఇన్‌వర్డ్ విభాగంలో సమర్పించవలసిందిగా, వాటిని సంబంధిత విభాగాలకు పంపబడతాయని ఆయన సూచించారు.

## ఏఈఓ నుంచి ఏవోగా పదోన్నతి పొందిన శ్రీనివాస్

**– శ్రీనివాస్ కు శుభాకాంక్షలు తెలిపిన రైతులు రాజకీయ నాయకులు**



చంద్రుగొండ,సూర్య (మేజర్ న్యూస్ – చంద్రుగొండ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి పర్స శ్రీనివాసు కు పదోన్నతి లభించింది. దీంతో మండలానికి చెందిన పలువురు రైతులు, అధికారులు, వివిధ పార్టీల నాయకులు, శ్రీనివాసును ప్రత్యేకంగా అభినందించారు. చంద్రుగొండ వ్యవసాయ విస్తరణ అధికారిగా విధులు నిర్వహిస్తున్న పర్స శ్రీనివాసు రైతుల కోసం చేస్తున్న కృషిని గుర్తించిన వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు ఆయనకు పదోన్నతి కల్పించారు. ఏఈఓ నుంచి ఏవోగా ప్రమోషన్ కల్పించడంతోపాటు బాసర ఏవోగా నియమించారు. పదోన్నతి రావడంపై పలువురు ప్రముఖులు శ్రీనివాస్ ని ప్రత్యేకంగా అభినందించారు. అభినందించిన వారిలో గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, మండల రైతు సమన్వ సమితి మాజీ సభ్యులు నరుకుల్ల వాసు, రైతులు మూలింటి సత్యనారాయణ, అప్పాజీ, రాము, రాధాకృష్ణ, రామరాజు, మాచినేని సురేష్, తదితరులు అభినందించారు.

## దుర్గమ్మ పూజలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు



కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)– శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రామవరం, చిట్టి రామవరం, గరీబ్ పేట లలో భక్తులచే పూజలు అందుకుంటున్న శ్రీ దుర్గ మాత అమ్మవారిని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు ఆదివారం దర్శించుకొని పూజలు నిర్వహించారు. నాగ సీతారాములు కు సాదర ఆహ్వానం పలికిన మండపాల నిర్వాహకులు ఆయనను శాలువాతో సన్మానించి సత్కరించారు.



# కుల వ్యవస్థను నిర్మూలిద్దాం నూతన సమాజాన్ని నిర్మిద్దాం




**గుండాల, సూర్య (మేజర్‌న్యూస్)–** కుల వ్యవస్థను నిర్మూలిస్తూ నూతన సమాజాన్ని నిర్మించాలని కులమతాలు లేని నూతన ప్రజాస్వామ్య విప్లవం పోరాడాలని ఆలిండియా ట్రైబల్ ఫారం జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఇల్లందు డివిజన్ నాయకులు యాసారపు వెంకన్న పిలుపునిచ్చారు. సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఆదివారం మండల పరిధిలోని తూరుబాక గ్రామంలో జరిగిన జ్యోతిరావు పూలే 153వ సత్యశోధక్ ఆవిర్భావ దినోత్సవమ్ సందర్భంగా దుర్గం చుక్కయ్య అధ్యక్షతన కుల నిర్మూలన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1873 సెప్టెంబర్ 24న సత్యశోధక్ ను జ్యోతిరావు పూలే స్థాపించడం జరిగిందని అన్నారు. దీని ప్రథమ ఉద్దేశం కులాలు, మతాలు ఉండకూడదని అందరు సమానంగా బ్రతకాలని మనువాదాన్ని నిర్మించాలని లక్ష్యంతో జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే ఇద్దరు భార్యాభర్తలు గ్రామ గ్రామాన ప్రచారం నిర్వహించి విద్యాబుద్ధులు నేర్పి చైతన్యవంతం చేయడంలో ప్రధాన పాత్ర పోషించారని వారు అన్నారు. ఆనాటి నుండి నేటి వరకు భారతదేశంలో కులం సమస్య వెంటాడుతూనే ఉందని నేడు అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ వందేళ్లు నిండిన సందర్భంగా విద్యార్థుల మెదళ్లను, యువకులను, వ్యాపారులను, బ్రాహ్మణులను కులాలను మొత్తం కూడా వారి కంట్రోల్లోకి తీసుకుని పెంచి పోషిస్తూ కులాల మధ్య చిచ్చులు పెడుతూ విభజించు పాలించు అనే సిద్ధాంతాన్ని అమలు చేస్తున్నారన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 79 ఏళ్లు అవుతున్న ఇంకా రెండు గ్లాసులు, రెండు ప్లేట్లు అనే పద్ధతి కొనసాగుతుందన్నారు. దేశవ్యాప్తంగా కులాల పేరుతో దాడులు చేస్తూనే ఉన్నారని వారు విమర్శించారు. ఈ కులాల మాటున భారతదేశ ఖనీజ సంపదను భారతదేశ ఆదాయాన్ని వనరులను కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెడుతుందని వారన్నారు. సమస్త దోపిడీ పీడన వివక్షత కులవివక్షత శ్రామిక వర్గ ప్రజల ఐక్యతకు సమానత్వ భావనకు ఆటంకంగా ఉన్న కులాన్ని సనాతన భావజాలాన్ని కుకటేళ్ళతో సహా పెకిలించాలని, అందుకోసం అంబేద్కర్, రామస్వామి పెరియర్, జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, తదితరులు ఉద్యమాలు నిర్వహించారని ఈ వ్యవస్థ మారాలంటే కులాలు పోవాలంటే నూతన ప్రజాస్వామ్య విప్లమే సరైన మార్గం అని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటిఎఫ్ రాష్ట్ర నాయకులు ఈసం కృష్ణ, నరేష్, నరసింహారావు, సత్యం, హరీష్, వీరాస్వామి, చలపతిరావు, శ్రీను, అంజయ్య, రవీందర్, పోతయ్య, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కొరకే సిపిఎం పార్టీ పోరాటం

- –కొండలరావు 4వ వర్ధంతి సభ
- –పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు
- –కొండలరావు సేవలను కొనియాడిన సిపిఎం పార్టీ నాయకులు



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – జూలూరుపాడు సిపిఎం పార్టీ మండల మాజీ కార్యదర్శి వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ స్వర్గీయ యాసా కొండలరావు 4వ వర్ధంతి ఆదివారం నిర్వహించారు. కొండలరావు స్మారక స్థూపం వద్ద సిపిఎం పార్టీ జిల్లా,మండల నాయకులు పతకాన్ని ఎగురవేసి, పూలు చల్లి నివాళులర్పించారు. అనంతరం వర్ధంతి సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ మాట్లాడుతూ కొండలరావు మండల పరిసర ప్రాంత ప్రజల స్థానిక సమస్యలు పరిష్కరించడంలో కృషి చేసారని పేర్కొన్నారు. జూలూరుపాడు మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ సాధన కొరకు సిపిఎం పార్టీ మండల కార్యదర్శిగా నాడు కొండలరావు నిరాహార దీక్ష చేపట్టి సాధించారని గుర్తు చేసారు. నిత్యం ప్రజా సమస్యలకు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడంలో సిపిఎం పార్టీ ముందుంటుందని పేర్కొన్నారు. కొండలరావు సిపిఎం పార్టీకి ఎనలేని సేవలు చేశారని, ఆయన స్ఫూర్తితో త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికల్లో ముందుకు వెళతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి యాస నరేష్, కొండలరావు తనయుడు యాస నందీప్(సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్), మండల కమిటీ సభ్యులు గడిదేసి కనకరత్నం, ఊడల వెంకటేశ్వర్లు, పద్దం సుగుణ, రెడ్డి బోయిన గోవిందు, వల్లమళ్ల చందర్ రావు, బానోతు మధు, జల్లిక రాధాకృష్ణ, మాలోత్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ

**–ఎమ్మెల్యే ఆదినారాయణకి కృతజ్ఞతలు తెలియజెసిన లబ్దిదారులు :**

చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని పోకలగూడెం పంచాయతీలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సహకారంతో మంజురైనా 21 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు ఆదివారం కాంగ్రెస్ కమిటీ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పట్టాలు పంపిణి చేసారు. మొదటి విడత గ 56 ఇళ్ళు మంజురైనాయి. అవి వివిద దశలలో నిర్మాణాలు జరుగుతున్నాయి. ఇప్పటివరకు 77 ఇళ్ళు మంజురైనాయి, అర్హత కలిగి ఉండి మిగతా వారికి కూడా విడతలు వారి గ ఇళ్ళు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే ఆదినారాయణ తెలిపారు. ఈ కార్యక్రమం లో పోకలగూడెం కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు యాసం కాశీ విశ్వనాథ్, మాజీ ఎంపీపీ గుగులోత్ బాబు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గాదె రామకృష్ణ, బోడ శ్రీను, మెడిబోయిన లక్ష్మణ్, దారావత్ అఖిల్, నగేష్, చిన్నోడు, అమర్సింగ్, గుగులోత్ సోమా, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



# ఘనంగా భగత్ సింగ్ జయంతి



టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)–విప్లవవీరుడు భగత్ సింగ్ 118వ జయంతి వేడుకలు మండలంలో ఉత్తేజభరితంగా ఘనంగా నిర్వహించారు. ఆదివారం సిపిఐ జిల్లా నాయకులు, మాజీ ఏఐఎస్ఎఫ్ గుగులోత్ రామచందర్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడారు. భగత్‌సింగ్ చదువుతున్న రోజుల్లోనే జులియన్‌వాలాబాగ్ దుర్ఘటనతో చలించిపోయారని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం 23 సంవత్సరాలకే ప్రాణత్యాగం చేసి ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదాన్ని ఈ ప్రపంచానికి పరిచయం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్చూర్, జబ్బర్, వర్షిత్, కార్తీక్, మోహన్, చిన్న, కమల్, రవీందర్, యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లిని దర్శించుకున్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)– దసరా శరన్నవరాత్రి సందర్భంగా టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు కు ఆలయ మర్యాదలతో పెద్దమ్మతల్లి గుడి అధికారులు స్వాగతం పలికారు. పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరావు, డైరెక్టర్లు చీకటి. కార్తీక్,శనిగారపు శ్రీనివాసరావు, చెవుగాని పాపారావు, భుక్యా గిరిప్రసాద్ లతో కలిసి అమ్మవారిని దర్శించుకున్న నాగా సీతారాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోరిన కోరికలు తీర్చే తల్లిగా పేరున్న కనకదుర్గమ్మ అమ్మవారిని దసరా శరన్నవరాత్రి సందర్భంగా దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని నాగా సీతారాములు అన్నారు. కనకదుర్గమ్మ ఆశీస్సులు అందరిపై ఉండాలని, తండోపతండాలుగా అమ్మవారి ఆశీర్వాదం కోసం కఠోర దీక్షతో భక్తులు తరలివస్తున్నారని అన్నారు. అమ్మవారి దృష్టిలో అందరూ ఒక్కటేనని చెప్పుకొచ్చారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమంపై అమ్మవారి కరుణ కటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలి కోరుకున్నారు. దసరా సందర్భంగా భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేసిన పాలకమండలి, ఆలయ సిబ్బంది, అధికార యంత్రాంగంపై ప్రసంశలు కురిపించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు మంచి ఏర్పాట్లు చేశారని, సామాన్య భక్తులు కూడా అమ్మవారిని సజావుగా దర్శనం చేసుకునే విధంగా ఏర్పాట్లు చేయడం అభినందనీయమని కొనియాడారు. ఆయన వెంట ఓబీసీ జిల్లా సెక్రటరీ బొబ్బాల వెంకట్ యాదవ్, కొత్తగూడెం టౌన్ ప్రెసిడెంట్ జయప్రకాశ్, రవికాంత్, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు అశోక్, వెంకటేశ్వర్లు,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ ఆఫ్ స్టార్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో వైద్య శిబిరం



అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) – మండలంలోని హరిఫా అండ్ రోస్ని వృద్ధాశ్రమంలో ఆదివారం లయన్స్ క్లబ్ ఆఫ్ అశ్వాపురం స్టార్స్ ఆధ్వర్యంలో ఉచితంగా మధుమేహం, రక్తపోటు పరీక్షలు, ఇతర సాధారణ వ్యాధులకు పరీక్షలు నిర్వహించారు. మదుమేహం, బీపీ ఉన్న వారికి పలు జాగ్రత్తలు సూచించి మందులను పంపిణీ చేశారు. ఆరోగ్య రక్షణకు ప్రతి ఒక్కరూ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ అశ్వాపురం స్టార్స్ ప్రెసిడెంట్ నలగట్ల సత్య ప్రకాష్, డాక్టర్ బి వి సత్యనారాయణ, గుర్రం నాగేశ్వరరావు, హరిఫా అండ్ రోస్ని వృద్ధాశ్రమ నిర్వాహకులు, వృద్ధులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన విజయశ్రీకి ఘన సన్మానం.

అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్ )– మండలపరిధిలోని నెల్లిపాక వెటర్నరీ సబ్ సెంటర్లో వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ గా ఎన్నో సేవలు అందించిన విజయ శ్రీ పదవి విరమణ పొందారు. ఈ సందర్భం గా అశ్వాపురం లోని తరంగిణి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన పదవి విరమణ కార్యక్రమం లో వాసిరెడ్డి విజయ శ్రీ దంపతులను ఆదివారం శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ, ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీలు కమటం సుగుణమ్మ,కమటం నరేష్ ,మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి,మాజీ ఉప సర్పంచ్ మేడవరపు సుధీర్ తదితరులు పాల్గొన్నారు.



# రాగూర్ విద్యాసంస్థలలో ఘనంగా బతుకమ్మ సంబురాలు







**వైరా సూర్య ఆర్ సి:-**
స్థానిక క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కళాశాల ప్రాంగణంలో బతుకమ్మ సంబు రాలను విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ ప్రకృతి పండుగని, కుల, మత ,వర్గ, తారతమ్యాలు లేకుండా అందరూ జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగని దేశ ప్రజలంతా సుఖ, సంతోషాలతో జీవించాలని తెలుగు ఆడబిడ్డలు వేడుకొనే పండుగని కొనియాడారు. అనంతరం విద్యార్థినిలు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి వాటి చుట్టూ నృత్యాలతో బతుకమ్మల పాటలు పాడుతూ అలరించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్,ఎన్ ఎస్ ఎస్ పి ఓ లింగారావు,ప్రిన్సిపాల్ కృష్ణారావు,అధ్యాపకులు నాగలక్ష్మి, చైతన్య,లత,మజీద్,వేణు, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో విద్యుద్ఘాతంతో గేదె మృతి

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్ 28)విద్యుద్ఘాతంతో గేదె మృతి చెందిన ఘటన కారే పల్లి మండలం విశ్వనాధ పల్లిలో ఆదివారం చోటుచేసు కుంది. విశ్వనాధపల్లికి చెందిన దొంతు దాసు తన పాడి గేదె ను ఆదివారం మేతకు గ్రామ సమీపంలోని సుబాబుల్ తోటకు తీసుకెళ్లాడు. సుబాబుల్ తోటలో వ్యవసాయ బావులకు వెళ్ళు విద్యుత్ ల్కెన్ వైరు తెగి నెలపై పడి ఉంది. మేతకు వెళ్ళిని గేదె ఆ విద్యుత్ వైరు తాకి అక్కడికక్కడే మృతి చెందింది.గమనించిన రైతు దాసు వెంటనే గ్రామస్తులకు తెల్పటంతో ఆ ల్కెన్ విద్యుత్ ని నిలిపివేశారు.దీనికి సంబంధించి బాధిత రైతు విద్యుత్ అధికారులకు సమాచారం ఇచ్చారు.

# గ్రామ స్థానిక రిజర్వేషన్లలో అన్యాయంపై ఎమ్మెల్యేకు వినతి..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్ 28)స్థానిక సంస్థల ఎన్నికలలో ఎస్సీలకు అన్యాయం జరిగిందని అంబేధ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కారేపల్లికి వచ్చిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్‌కు వినతిపత్రం ఇచ్చారు. సింగరేణి మంధలంలో అధికంగా ఎస్సీ జనాభా ఉన్న సింగరేణి పంచాయతీలో ఉన్న రెండు ఎంపీటీసీ స్థానాలలో ఒకటి కూడా కేటాయించలేదని వినతిలో తెలిపారు. గడిచిన 10 ఏండ్లలో ఎస్సీలకు ఒక సీటు కూడా కేటాయించలేదన్నారు. ఈ సారి కూడా ఎస్టీలకు ప్రాతినిధ్యం దక్కక పోవటం ఎస్సీలను అవమానించటమేనన్నారు.సింగరేణి ఎంపీటీసీ స్థానాలలో ఒక ఎంపీటీసీని ఎస్సీలకు ఇవ్వాలని కోరారు.దీనిపై స్పందించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఎస్సీలకు న్యాయం చేయటానికి కృషి చేస్తానని హీమీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రాములు చంద్రప్రకాష్,శంకర్రావు, మండల కన్వీనర్ భోగిళ్ళ వెంకటేశ్వర్లు, సోమందల నాగరాజు, ఆదేర్ల రామారావు, పిట్టల నాగరాజు, సోమందుల రాములు, మేదరి వీర ప్రతాప్, తడికమల్ల నరేష్, తోగర హరీష్, నందనూరి సురేష్, కొమ్ము ఉపేందర్, వేమూరి థామస్, భయ్యా నాగేశ్వరరావు, చీకుర్తి రవీందర్, మేదరి రాజా, గంపల వేణు తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి ఆటోవాలా..... కొడుకు ఎంపీడీవో....

**- సివిల్స్ సాధించడమే నా లక్ష్యం కంచెపోగు వంశీ కృష్ణ**





**కల్లూరు సెప్టెంబర్ 28 (సూర్య న్యూస్)**
కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అని నిరూపించాడు. విద్యకు పేదరికం అడ్డు కాదని కష్టపడి చదివితే ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవచ్చని నిరూపించి తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల ప్రకటించిన గ్రూప్ వన్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఎంపీడీవో పోస్ట్ సాధించారు. మండల పరిధి చెన్నూరు గ్రామానికి చెందిన కంచిపోగు వంశీ కృష్ణ . తండ్రి రాములు ఆటో డ్రైవర్ గా, తల్లి సుశీల వ్యవసాయ కూలిగా పనిచేస్తూ తమ కొడుకుని ఉన్నత స్థానంలో చూడాలని లక్ష్యంతో కష్టాలను లెక్కచేయకుండా ఉన్నత చదువులు చదివించారు. తన తండ్రి ఆశను నిజం చేస్తూ గ్రూప్ వన్ ఫలితాల్లో ఎంపీడీవో పోస్ట్ సాధించి తన తండ్రికి కానుక ఇచ్చాడు .బాల్యం నుండి చదువు మొత్తం ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ నలుగురికి ఆదర్శంగా నిలిచారు .విద్యాభ్యాసం విద్య ఒకటి నుండి ఐదు వరకు ఎంపీపీ చెన్నూరు లో 5వ.తరగతి వరకు,6నుండి10వరకు ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాల్వంచ, ఇంటర్మీడియట్ కృష్ణవేణి కాలేజ్, జి బి ఐ ఈ టి (మొయినాబాద్) కాలేజీలో బిటెక్ ,ఇగ్నూ(ఐ జి ఎన్ ఓ యూ)లో




రాజకీయ శాస్త్రం లో ఎంఏ, ఉస్మానియా యూనివర్సిటీలో పిహెచ్ డి కొనసాగిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎస్ సి స్టడీ సర్కిల్లో సివిల్ సర్వీస్కు కోచింగ్ తీసుకున్నారు. 2024 యూపీఎస్సీ మెయిన్స్ రాశారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ 4 ,గ్రూప్ 3 పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారు. ఇటీవల ప్రకటించిన గ్రూప్ వన్ సర్వీసులో 930 ర్యాంకు సాధించి ఎంపీడీవో గా సెలెక్ట్ అయ్యారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్నారు. సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ నా చదువుకు, పోటీ పరీక్షల్లో నా తల్లిదండ్రులతో పాటు నా బ్రదర్ నాగరాజు ప్రోత్సాహం సహాయం దోహద పడిందని అన్నారు.

# సాయిబాబా మందిరంలో చండీ హెూమం

**- భక్తిశ్రద్ధలతో పాల్గొన్న జంటలు**

**-హెూమం విశిష్టతను వివరించిన అర్చకులు రాజశేఖర్ శర్మ**

**వైరా సూర్య ఆర్ సి:**





దసరా సందర్భంగా శరన్నవరాత్రి ఉత్సవాలు భాగంగా ఆశ్వీజ శుద్ధ షష్టి శ్రీ మహా చండీ దేవి అవతారం రోజున ఆదివారం రోజు శ్రీ సాయి మందిరంలో చండీ హెూమం మందిర కమిటీ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. శరన్నవరాత్రి మహెూత్సవాలు ఏడవ రోజున కనకదుర్గమ్మ శ్రీ మహా చండీ దేవిగా భక్తులకు దర్శనం కల్పించారు ఈ సందర్భంగా అర్చకులు రంగుబట్ల రాజశేఖర్ శర్మ చండీ హెూమం విశిష్టతను భక్తులకు వివరించారు దేవతల కార్యసిద్ధి దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కోసం మహాలక్ష్మి మహకాళి మహా సరస్వతి త్రిశక్తి స్వరూపిణిగా శ్రీ మహా చండీ అమ్మవారు ఉద్భవించిందని శ్రీ చండీ అమ్మవారితో అనేకమంది దేవతలు కొలువై ఉన్నారని వివరించారు శ్రీ మహా చండీ అనుగ్రహం వల్ల విద్య కీర్తి సంపదలు లభించి శత్రువులు మిత్రులుగా మారడం ఏ కోరికలతో ప్రార్థిస్తాము అవన్నీ సత్వరమే లభిస్తాయని భక్తుజనులకు వివరించారు. హిందూ సాంప్రదాయాల్లో చండీ హెూమానికి విశేష ప్రాధాన్యత ఉందని భారతదేశమంతటా వేరువేరు సమయాల్లో ముఖ్యంగా నవరాత్రుల సమయంలో ఎక్కువగా నిర్వహిస్తుంటారని తెలిపారు ఈ హెూమం జరిపేటప్పుడు దుర్గా సప్తశతిలోనూ మంత్రాలు వల్లిస్తారు అని దీని తర్వాత నవాక్షరి మంత్రం కుమారి పూజ సుహాసిని పూజలు చేయటం పరిపాటిగా వస్తుందని అన్నారు. ఎవరైతే ఈ చండీ హెూమం లో పాల్గొని అత్యంత భక్తిశ్రద్ధలతో హెూమం నిర్వహిస్తారు వారి కోరుకున్న కోరికలు కుటుంబసౌఖ్యం అమ్మవారి దీవెనలు ఎల్లకాలం వారికి కలగ చేస్తారని ఈ సందర్భంగా అర్చకులు రాజశేఖర్ శర్మ భక్తులకు వివరించారు ఈ సాయి మందిరం జరిగిన చండీ హెూమం లో 10 జంటలు పాల్గొని హెూమం నిర్వహించారు అనంతరం మందిర కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు రాజశేఖర్ శర్మ తదితరులను ఘనంగా ఆప్యాయంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాల స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈరోజు శుద్ధ సప్తమి రోజున ఈరోజు ఉదయం 10 గంటలకు సరస్వతి దేవి (మూలా నక్షత్రం) అవతారం రోజున చిన్నారులకు విద్యార్థిని విద్యార్థులకు సరస్వతి పూజ అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహిస్తున్నామని అనంతరం వచ్చిన భక్తులకు మహా అన్నప్రసాద మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు బతుకమ్మ ఆటపాట అనంతరం సాయంత్రం సద్దుల బతుకమ్మ ఊరేగింపు బాబా గుడి నుండి బయలుదేరుతుందని కావున భక్తులందరూ సకాలంలో విచ్చేసి సద్దుల బతుకమ్మ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కమిటీ వారు వివరించారు.

# అన్నదానం మహాదానం...

**- సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్**

**ఖమ్మం రూరల్ సూర్య మెజార్ న్యూస్:**



అన్ని దానాల్లోకెల్లా అన్నదానం ఎంతో గొప్పదని అని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అన్నారు. ఆదివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని సింహాద్రి నగర్ లో దుర్గామాత మండపం వద్ద ఏర్పాటుచేసిన అన్నదానాన్ని ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

భక్తిశ్రద్ధలతో దుర్గామాతలను ఏర్పాటు చేసుకొని అన్నదానం చేయడం అభినందనీయమైన అంశంగా పేర్కొ న్నారు. నిమజ్జనాన్ని సైతం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కమిటీ సభ్యులకు సూచించారు. అలాగే ఎదులాపురం, డిఎస్ బంక్ బ్యాక్ సైడ్ లోని దుర్గామాతల మండపాల వద్ద కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున అన్న దానం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఓరుగంటి శేషగిరి, మామిడి శంకర్ రెడ్డి, పేరాల నరేందర్, ఎం నాగరాజు, దుర్గా రావు, యుగేందర్ ,వినయ్ రెడ్డి, పొన్నం ఉమేష్, సత్యనారాయణ పాల్గొన్నారు.

# శ్రీ మహా చండీ దేవి (భద్రకాళీ దేవి) రూపంలో శ్రీశ్రీశ్రీ మారెమ్మ అమ్మవారు



కల్లూరు సూర్య టౌన్ న్యూస్ సెప్టెంబర్ 28 : మున్సిపాలిటీ పరిధి ఎన్ఎస్పి క్రాస్ రోడ్ తిరువూరు వెళ్లే రోడ్డు ప్రక్కన గల ప్రముఖ శ్రీశ్రీశ్రీ మారెమ్మవారు సన్నిధి లో ఆదివారానికి ఏడో రోజు భక్తులకు శ్రీ మహా చండీ దేవి (భద్రకాళి దేవి) రూపంలో దర్శనమిస్తున్న శ్రీశ్రీశ్రీ మారెమ్మ అమ్మవారు అర్చకుల వేదమంత్రాలు నడుమ వివిధ రూపాలలో అమ్మవారు దర్శనాన్ని వేలది మంది భక్తులు అందుకోవడం విశేషం ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మహిళ మృతి (50)



కల్లూరు సూర్య న్యూస్ సెప్టెంబర్ 28 : కల్లూరు మండల పరిధి తాళ్లూరు వెంకటాపురం గ్రామానికి చెందిన దిరిసనపు సువార్త తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందినది ఈమెకు భర్త ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు ఈమె గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ తుది శ్వాస తెల్లవారుజామున ఆమె నివాసిగముల విడిచారు విషయం తెలుసుకున్న సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తోటకూర శేషగిరిరావు ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అందులో భాగంగా తోటకూర శాస్త్రి రావు ఆమె కుమారుడు అనిల్ ను ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి మనోధైర్యాన్ని కలుగజేశారు

## బోనకల్‌లో ఘనంగా దుర్గమ్మ పూజలు

### - సొసైటీ సెంటర్ యూత్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం



బోనకల్ సూర్య (మేజర్ న్యూస్): మండల కేంద్రమైన బోనకల్ తో పాటు గ్రామాల్లో దేవీ నవ రాత్రి ఉత్సవ పూజలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఏడవ రోజు అమ్మవారు మహా చండీ దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. బోనకల్ గ్రామంలో సొసైటీ సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన అమ్మవారి మండపానికి ఆదివారం ముఖ్యఅతిథిగా హాజరైన టీపీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ స్థానిక నాయకులతో కలిసి దుర్గాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని టిపిసిసి సభ్యులు, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలకు అమ్మవారి ఆశీస్సులతో పాడిపంటలు పండి, రైతులందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. పండుగలు ఐకమత్యానికి, ఆధ్యాత్మికతకు నిలయాలు అని పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దుర్గాదేవి అమ్మవారిని దర్శించి పూజల నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో గుండపనేని సుధాకర్ రావు, పోటు వెంకటేశ్వర్లు, బానోతు కొండ, భూక్యా సైదా నాయక్, మరీదు శ్రీనివాసరావు, యార్లగడ్డ రమేష్, నందమూరి సత్యనారాయణ, మోర్ల శ్రీనివాసరావు, గంగుల నాగయ్య, అంతోటి వెంకటేశ్వర్లు, ఆళ్ల నాగరాజు, గంగుల పుల్లయ్య, పాల్గొన్నారు.

# వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన బొర్ర గంగారావు...



సూర్య మేజర్ న్యూస్ వైరా టౌన్:- వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన బొర్ర గంగారావు వైస్ చైర్మన్ గా కాపా సుధాకర్ వారితోపాటు కమిటీ సెంబర్లు బాధ్యతలు స్వీకరించినారు అనంతరం కమిటీ చైర్మన్ బొర్ర గంగారావు మాట్లాడుతూ... వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను దీనికి ప్రధాన కారణం శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ నాపై ఇంతటి పెద్ద బాధ్యత అప్పగించటం నా అదృష్టంగా భావిస్తున్నాను వారి ఆశీస్సులు నాకు ఉండటం కూడా చాలా అదృష్టమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను నా గురువు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ నా వెన్నంటే ఉంటూ నన్ను రాజకీయంగా ఈ స్థాయికి తీసుకురావడంలో వారి కృషి ఎంతగానో ఉందని ఈ సందర్భంగా మీ అందరికీ తెలియజేస్తున్నాను వారికి నేనెప్పుడూ రుణపడి ఉంటాను అని ఈరోజు నేను ప్రమాణ స్వీకారం చేయడానికి వారి కృషి ఎంతగానో ఉందని ఈ సందర్భంగా తెలియజేసినారు.. ఈరోజు ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ విచ్చేసి అభినందనలు తెలియజేస్తూ తెలియజేసినారు వారు ఈ కార్యక్రమంలో వచ్చి నాకు అభినందనలు తెలపటం నాకు చాలా ఆనందాన్ని కలిగించిందని ఈ సందర్భంగా తెలియజేసినారు.. అదేవిధంగా నాకు ఈ బాధ్యత అప్పగించినందుకు నా వంతు రైతులకు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తానని సందర్భంగా తెలియజేస్తున్నాను.. నాకు సహకరించిన మండల కాంగ్రెస్ మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నాను... కార్యక్రమంలో ప్రత్యేకంగా అభినందనలు తెలిపిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు కి ప్రత్యేకమైన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను... ఈ కార్యక్రమానికి వైరా ప్రముఖులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని నాకు అభినందనలు తెలియజేసినారు తెలియజేసిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నూతి సత్యనారాయణ, మాజీ మార్కు ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్ ,పమ్మి అశోక్, మచ్చ బుజ్జి, పనితి సైదులు, రోశయ్య,పనితి శ్రీను, వీరంశెట్టి సీతారాములు , గరిడేపల్లి కిషోర్, మట్టూరు వెంకటేశ్వరరావు, మట్టూరి కృష్ణారావు , దొడ్డ పుల్లయ్య , బీడీకే రత్నం, కొప్పురావూరి శబరినాథ్, మిట్టపల్లి కిరణ్, వనమా విశ్వేశ్వరరావు , చక్రవర్తి జాలది రామకృష్ణ, రేచర్ల విశ్వనాథం, మట్టూరి వీరయ్య, జావాజీ నాగరాజు, నాగేశ్వరరావు నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు...

# పార్టీ విధేయతే అంబటికి దక్కిన మార్కెట్ పీఠం ..



చింతకాని సూర్య మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసే మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ కి చైర్మన్ గా నాగులవంచ వాసి, చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రధాన అనుచరుడు అంబటి వెంకటేశ్వరావు తో పాటు, మరో 17 మంది డైరెక్టర్లు లు గా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం తో పాటు, రైతు బిడ్డ , మాజీ జర్నలిస్టు(ఉదయం, వార్త), అంబటి కాంగ్రెస్ పార్టీ కి వీరవిధేయుడిగా, నిత్యం ప్రజలకు అందుబాటులో లో ఉండే సింప్లిసిటీ వ్యక్తి గా, మాస్ లీడర్ గా అంబటి గుర్తింపు పొందారు. చింతకాని మండలం నాగులవంచ లో మొదట వార్డు మెంబర్ గా రాజకీయ ప్రస్థానం మొదలు పెట్టి , 2004 నాగులవంచ బి1 ఎంపిటీసీ గా 550 పైగా ఓట్ల మెజార్టీ తో విజయం సాధించారు.గత 10 సంవత్సరాలుగా చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కొనసాగుతూ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని ల అడుగు జాడల్లో చింతకాని మండలం లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి విశేష కృషి చెసారు. ఆ విధేయతే అంబటి కి మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ కి చైర్మన్ పదవి వరించింది.ఈ సందర్భంగా అంబటి మాట్లాడతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తన పై ఉంచిన నమ్మకాన్నీ వమ్ము చెయ్యకుండా ప్రతిష్ట తెస్తామన్నారు. చింతకాని, ముదిగొండ మండలాల రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి అభ్యున్నతికి నిరంతరం కృషి చెస్తూ నుతన మర్కెట్ నిర్మాణం త్వరతగతిన పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తేవడానికి కృషి చేస్తానన్నారు. తనకి ఈ అవకాశం కల్పిస్తూ నిర్ణయం తీసుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందినిలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. నుతన మర్కెట్ కమిటీ కి చైర్మన్ గా నియమితులైన అంబటి కి పలువురు అధికారులు, నాయకులు, మాజీ ప్రజాప్రనిధులు శుభాకాంక్షలు తెలిపారు.

# బోనకల్ మండలంలో 'బీసీ'లదే అగ్రస్థానం

### - ఎంపీపీ బీసీ జనరల్, జడ్పిటిసి బీసీ మహిళకు రిజర్వుడ్

బోనకల్ సూర్య (మేజర్ న్యూస్)



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు బోనకల్ మండలంలో స్థానిక సంస్థల రిజర్వేషన్లు ప్రభుత్వ నిబంధన ప్రకారం సంబంధిత అధికారులు రూపొందించి శనివారం ఉన్నతాధికారులకు నివేదించారు. బోనకల్ మండల అధ్యక్ష పదవి బీసీ జనరల్ కు, జడ్పిటిసి పదవి బిసి మహిళకు కేటాయించారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడంతో మండలంలో రెండు ప్రధాన పదవులు బీసీ సామాజిక వర్గానికి రిజర్వేషన్ చేశారు. అదే విధంగా మండలంలోని సర్పంచ్ ల రిజర్వేషన్ వివరాలను అధికారులు తయారు చేశారు. మండలంలో మొత్తం 22 గ్రామపంచాయతీలు ఉండగా వాటిలో నాలుగు గ్రామపంచాయతీలను బీసీ మహిళలకు కేటాయించారు. ఐదు గ్రామపంచాయతీలను బీసీ జనరల్ కేటాయించగా, నాలుగు గ్రామపంచాయతీలను ఎస్సీ జనరల్ కు కేటాయించగా, మూడు గ్రామ పంచాయతీల ఎస్సీ మహిళలకు, ఒక పంచాయతీని ఎస్టీ జనరల్ గా కేటాయించారు. రెండు పంచాయతీలను జనరల్ మహిళలకు కేటాయించగా, మూడు గ్రామ పంచాయతీలను జనరల్ గా రిజర్వు చేశారు. మండలంలోని బోనకల్లు, బ్రాహ్మణపల్లి, చొప్పకట్లపాలెం, రామాపురం బీసీ మహిళలకు కేటాయించారు. పెద్దబీరవల్లి రాయన్నపేట,చిన్నబీరవల్లి, చిరునోముల, జానకిపురం బీసీ జనరల్ కు కేటాయించారు. ఎస్సీలకు లక్ష్మీపురం, మోటమర్రి, నారాయణపురం, సీతానగరం లను కేటాయించగా, ఎస్సీ మహిళకు గోవిందాపురం ఎల్, గోవిందాపురం-ఏ, రావల్లి గ్రామపంచాయతీలను కేటాయించారు. గార్లపాడు, కలకోట,తూటికుంట్ల గ్రామపంచాయతీలను జనరల్ కు రిజర్వ్ చేయగా ఆళ్ళపాడు, ముష్టికుంట్ల గ్రామపంచాయతీలను జనరల్ మహిళలకు కేటాయించారు, రావినూతల గ్రామపంచాయతీని ఎస్టీ జనరల్ రిజర్వ్ చేశారు.

# శ్రీ శ్రీ శ్రీ దేవి నవరాత్రుల ఉత్సవ గౌడ్ కమిటి ఆధ్వర్యంలో మహా అన్నదానం




**ఖమ్మం (సూర్య బ్యూరో):**

కూసుమంచి మండలం గ్రామం గిరక భాయ బజార్ సెంటర్లో లో శ్రీ శ్రీ శ్రీ దేవి నవరాత్రుల ఉత్సవ గౌడ్ కమిటి ఆధ్వర్యంలో 3వ వార్షికోత్సవ భాగంగా ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపం వద్ద కూసుమంచి మండలం ఎంపీడీవో రామచంద్రరావు , కూసుమంచి ట్రైనింగ్ %ూఱ% దివ్య ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంపీడీఓ రామచంద్రరావు ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో అందరూ బాగుండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ క్రమంలో శనివారం మహా అన్నదాన కార్యక్రమం ఎంపీడీఓ రామచంద్ర రావు తో స్థానిక కూసుమంచి ట్రైనింగ్ %ూఱ% దివ్య కలిసి నిర్వహించారు. సుమారు పదిహేను వందల మందిరికి భోజనాలు ఏర్పాటు చేశారు భారీ ఎత్తున భక్తులు హాజరయ్యారు ఈ కార్యక్రమంలో విగ్రహ దాత అర్వపల్లి నాగేందర్ ప్రసాదు నాగమణి, చెన్న వెంకటరమణ, మంద నాగులు విజయమ్మ మంద రాంబాబు మంద నాగేశ్వరరావు మంద చంద్రశేఖర్ నవ్య మంద ప్రసాదు సాయి ఉదయ్ గని నరేష్ మల్లేష్ ఉపేందర్ పెద్ద వెంకన్న,చిన్న వెంకన్న తాళ్ల పెల్లి ఉపేందర్ మధు మోహన్ రావు జానకి రామ్ సుమన్ బాను అర్వపల్లి మధు బెల్లంకొండ నాగన్న, భారీ వీరభద్రం గుండా ఉపేందర్ రెడ్డి బిజెపి నాయకుడు, అర్వపల్లి ఉపేందర్ గౌడ్ బీఆర్ఎస్ నాయకుడు, పొలంపల్లి నాగేశ్వరరావు రనిల్ గౌడ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# అమ్మవారి సమక్షంలో జన్మదిన వేడుకలు జరుపుకున్న ఖమ్మం బి ఆర్ఎస్ నగరాధ్యక్షుడు పగడాల నాగరాజు



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

ఖమ్మం, 41వ డివిజన్ చెరువు బజార్ నందు ఏం చేసి ఉన్న శ్రీ శ్రీ దుర్గా భవాని శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఖమ్మం నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు ,స్థానిక కార్పొరేటర్, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్, కర్నాటి కృష్ణ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బుల్, మాజీ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తిగత సహాయకుడు కిరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగావారు స్వయంగా భక్తులకు అన్నం వడ్డించారు. మండప నిర్వాహకులు, స్థానిక కార్పొరేటర్ మిగతా నాయకుల సమక్షంలో, నాగరాజు జన్మదినాన్ని ప్రత్యేకంగా నిర్వహించారు. అమ్మవారి సమక్షంలో, మరియు కార్పొరేటర్ కర్నాటి కృష్ణ ఆఫీసు వద్ద కేక్ కట్ చేయించి నాగరాజు కి శుభాకాంక్షలు తెలిపారు.




ఈ సందర్భంగా కర్నాటి కృష్ణ మాట్లాడుతూ అమ్మవారి సమక్షంలో జన్మదినం జరు పుకోవడం ఎంతో సంతోషక రమని, అమ్మవారి ఆశీస్సు లు నాగరాజు కి ఎల్లప్పుడూ ఉండాలని, రాబోయే రోజుల్లో ఆయనకు రాజకీయంగా మంచి భవిష్యత్తు లభించాలని కమిటీ సభ్యులు, డివిజన్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో నగర ప్రచార కార్యదర్శి షేక్ షకీన,21 డివిజన్ ఉస్మాన్, కొండల్ స్వామి ,రాజు, చిన్ని, పవన్, వేలాద్రి, సాయి కృష్ణ, బుడెన్, షాజీద్, పండు తదితరులు పాల్గొన్నారు.

# జీవితాన్ని మార్చే శక్తి విద్యకు మాత్రమే ఉన్నది

**-పేద విద్యార్థులకు వేమూరి సత్యనారాయణ చేయూత**

**-15 మంది పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం**

**సూర్య మేజర్ న్యూస్ వైరా టౌన్:-**



ఉన్నత విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థులకు వేమూరి సత్యనారాయణ ప్రతి సంవత్సరం ఇతోధికంగా ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారు. వైరా పట్టణానికి చెందిన రోటైర్డ్ అధ్యాపకులు వేమూరి సత్యనారాయణ అనేక సంవత్సరాలుగా పేద కుటుంబాలలోని ప్రతిభావంతులను ప్రోత్సహిస్తున్నారు. ఎంబిబిఎస్, ఐఐటీ, బిటేక్ చదువుతున్న నిరుపేద కుటుంబాలకు చెందిన పలువురు పేద విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందిస్తూ ఉన్నత విద్యా వ్యాప్తికి కృషి చేస్తున్నారు. ఆదివారం వేమూరి సత్యనారాయణ, స్వరూపారాణి దంపతులు వారి కుమారుడు ప్రముఖ ఎన్ఆర్ఐ వేమూరి సుధీర్ సౌజన్యంతో ఎంబిబిఎస్, ఐఐటీ, బిటేక్ చదువుతున్న పానెం శ్రీహర్షిత, పానేం శ్రీహర్షిని, నిమ్మల కావ్య, ఉప్పునూతల కుశల, కొమ్మూరి లయ, మట్టూరి మీనాక్షి, మాగంటి మధుర, ఉప్పునూతల ధర్మ, గుత్తా దినేష్, కాంద్ర కిరణ్, పనితీ వేదాంత్, తడికమల్ల ఆదిత్య, ఆదూరి వంశీకిరణ్, పానుగంటి హేమంత్ కుమార్, పానుగంటి శశికిరణ్ 15 మంది పేద విద్యార్థులకు సుమారు 1,00,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వేమూరి సత్యనారాయణ, డాక్టర్ శ్రీహర్ష మాట్లాడుతూ ప్రతిభకు పేదరికం అడ్డు కాదని, జీవితాన్ని మార్చే శక్తి విద్యకు మాత్రమే ఉందని అన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ శ్రద్ధగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని, సమాజానికి ఉపయోగపడే విధంగా జీవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వేమూరి సత్యనారాయణ, వేమూరి స్వరూపారాణి, డాక్టర్ శ్రీహర్ష, మార్పు స్వచ్ఛంధ సంస్థ వ్యవస్థాపకులు గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్ రావు, కొంగర సుధాకర్, గూడపాటి సూర్యం, సూర్యదేవర సురేష్, మట్టూరి కృష్ణారావు, విసినేపల్లి కృష్ణ, సైదా విద్యార్థులు, తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త జంటకు ఎంపీ వద్దిరాజు దంపతుల ఆశీర్వాదం




**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం జిల్లా సీనియర్ పాత్రికే యులు ఆకుతోట ఆదినారాయణ, అరుణ కుమారి దంపతుల ప్రథమ పుత్రుడు ఆకుతోట అన్వేశ్ వివాహ నిశ్చితార్థ వేడుక ఆదివారం సాయంత్రం జరిగింది. మేడ్చల్ జిల్లా వాసి ఎద్దుల సునీల్‌రెడ్డి, భారతిరెడ్డి దంపతుల ప్రథమ పుత్రిక విదితారెడ్డితో మియాపూర్‌లోని సునీల్‌రెడ్డి స్వగృహంలో జరిగిన ఈ నిశ్చితార్థానికి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, విజయలక్ష్మి దంపతులు హాజరై ఆశీర్వదించారు. అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సాదుల సారంగపాణితో పాటు ఇరు కుటుంబాల సన్నిహితులు హాజరై కొత్త జంటను ఆశీర్వదించారు.

# మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే దంపతులు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్ట రాగ మయి, డాక్టర్ మట్ట దయానంద్ మాన వత్వం చాటుకు న్నారు. నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే కాన్వాయ్ లంకపల్లి మీదుగా వెళుతుండగా అదే సమయంలో లంకపల్లి గ్రామంలో రోడ్డు ప్రమాదం జరగడంతో తన కాన్వాయ్ ని ఆపి తీవ్రంగా గాయ పడిన వ్యక్తి వివరాలు తెలుసుకొని పరిశీలించి దగ్గరుండి అంబులెన్స్ వాహనంలో ఆసుపత్రికి తరలించారు. వెంటనే మెరుగైన వైద్య సహాయం అందించాలని వైద్య సిబ్బందికి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులను ఆదేశించారు. పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. లంకపల్లి గ్రామానికి చెందిన నీలాల అప్పయ్య అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై పల్లెవాడ క్రాస్ రోడ్డు నుండి లంకపల్లి కి వెళుతూ జాతీయ రహదారిపైకి వెళ్లే ప్రయత్నంలో గ్రానైట్ లోడ్ తో వెళ్తున్న ట్రాలీ లారీ ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**వైరా సూర్య ఆర్సి.**

వైరా భవన కార్మికుల ప్రమాద బీమాని రెట్టింపు చేసిన తెలంగాణ ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి వైరా ప్రైవేటు ఎలక్ట్రిషన్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రింగురోడ్డు సెంటర్లో పాలాభిషేకం చేశారు వైరా మండల ప్రవేట్ ఎలక్ట్రిషన్ అధ్యక్షులు గారపాటి అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జడల అంజయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావన ఎలక్ట్రిషన్ కార్మికుల ప్రమాద బీమా 6 లక్షల నుండి 10 లక్షలకు పెంచడాన్ని స్వాగతిస్తూ ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసి తెలంగాణ ప్రభుత్వం తీసుకుం టున్నటువంటి కార్మికుల పట్ల ఉదార స్వభావాన్ని అభినందించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వైరా నాయకులు పనితి సైదులు ఎలక్ట్రిషన్ సంఘం జిల్లా అధ్యక్షులు దారణాసి బాలరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు సరిపుడి కోటేశ్వరరావు ఎనమద్ది శ్రీనివాసరావు ఎలక్ట్రిషన్ నాయకులు ధారా వెంకన్న ధారా వెంకటేశ్వర్లు దాసరి హరీష్ కొండ ఆనందరావు అప్పం సుధాకర్ ముత్యాల రాజు వేలూరు రాంబాబు శ్రీనివాసరావు వేల్పుల బాబురావు దాసరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# గ్రూప్-1లో మెరిసిన కొత్తగూడెం బిడ్డ

## -వాణిజ్య పన్నుల శాఖ ఉద్యోగానికి ఎన్నిక
## -తొలి ప్రయత్నంలోనే విజయతీరాలకు మాలోత్ అరుణ కుమారి




**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గిరిజన ప్రాంతం చుంచుపల్లి మండలం నంద తండాకు చెందిన మాలోత్ అమర్ సింగ్ కౌసల్య దంపతుల కుమార్తె అయినా మాలోత్ అరుణ కుమారి వాణిజ్య పన్నుల శాఖ అధికారిని గా నియామకపత్రం అందుకున్నారు. ఏదైనా సాధించాలనే తపన పట్టుదలతో పాటు తగిన విధంగా శ్రమిస్తే లక్ష్యాన్ని సాధించొచ్చు అని అరుణ నిరూపించించారు. టీజీపీఎస్సి ప్రకటించిన గ్రూప్-1 ఫలితాల్లో వాణిజ్య పన్నుల శాఖ ఉద్యోగానికి ఎంపికైంది. ప్రాథమిక విద్యాభ్యాసం కొత్తగూడెం లిటిల్ బర్డ్స్ ఉన్నత పాఠశాల మరియు ఇంటర్మీడియట్ లక్ష్మీదేవిపల్లి కృష్ణవేణి కళాశాలలో చదువుకొని చిన్ననాటి నుండి చదువులో చదువులో చురుకుగా ఉండే అరుణ అంచెలంచలుగా ఎదిగి కామినేని మెడికల్ కళాశాలలో చదివి అక్కడే దంత వైద్యులుగా కూడా పనిచేసారు. ఒకవైపు విధులు నిర్వహిస్తూ కుటుంబ భాధ్యతలు చూసుకుంటూ సివిల్స్ లక్ష్యంగా ఎంచుకొని కోచింగ్ లేకుండా తన భర్తతో పాటు అరుణ అన్న మాలోత్ వసంత్ కుమార్ మరియు బంధువుల ప్రోత్సాహంతో ఇంట్లోనే కష్టపడి చదివి టీజీపీఎస్సి నిర్వహించిన గ్రూప్ -1 పరీక్ష రాసి 467 మార్కులు సాధించి సిటీఓ(కమర్షియల్ టాక్స్ ఆఫీసర్) గా ఉద్యోగం సాధించింది. సిటీఓ ఉద్యోగం సాధించడంపై అరుణకు కుటుంబసభ్యులు, బంధువులు, పట్టణవాసులు శుభాకాంక్షలు తెలిపారు.

# 3 ఇంక్లైన్లోలో విజయ దుర్గా దేవి శరన్నవరాత్రి మహెూత్సవాలు



**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**
మండలం లోని త్రీ ఇంక్లైన్ లో శ్రీ బాల గణేష్ మహల్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ విజయ దుర్గాదేవి దేవి శరన్నవరాత్రి మహెూత్సవములు ఆదివారం ఘనంగా నిర్వహించారు. అన్నప్రసాద వితరణలో భారీగా భవాని దీక్ష పరులు, భక్తులు పాల్గొన్నారు. ఈసందర్భంగా పూజారి మాట్లాడుతూ అన్ని ఆరాధనలలో కెల్లా అమ్మవారి ఆరాధన గొప్పదని తెలిపారు. తల్లి ప్రధాన దైవము కనుక , లోకాలను ఏలే జగజ్జనని, ఆది పరాశక్తి అయిన దేవీ ఆరాధన ఎంతో శక్తివంతమైందన్నారు. ఆశ్వయుజమాస శుక్లపక్షం పాడ్యమి మొదలుకొని దశమి వరకు ఎవరైతే అమ్మవారిని ఒక్కో రోజు ఒక్కో అవతారంగా కాళికగా, దుర్గగా, బాలా త్రిపుర సుందరిగా, అన్నపూర్ణాదేవిగా, మహాలక్ష్మి గా ఎవరైతే పూజలు చేస్తారో వారికి కోరుకున్న కోరికలు తీరుతాయని, సిరిసంపదలు భోగభాగ్యాలు కలుగుతాయని వివరించారు. కార్మిక ప్రాంతం 3 ఇంక్లైన్ లో దేవి శరన్నవరాత్రులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో ఏడవ రోజు అమ్మవారికి విశేష పూజలు హెూమాలు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.

# ఘనంగా దుర్గా దేవి శరన్నవరాత్రి మహెూత్సవాలు




**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్ )-**
మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో దుర్గాదేవి శరన్నవరాత్రుల వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా మెయిన్ హాస్పిటల్ ఏరియాలోని ఎండీ క్యాటర్స్ లో మొట్టమొదటి సారిగా ఏర్పాటు చేసిన మండపంలో ప్రతిష్టించిన దుర్గాదేవి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం క్యాటర్స్ లో ఏడవ రోజు అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అన్నదానం అమ్మవారికి ఎంతో ప్రీతికరమైనదనీ, సమాజంలోని ప్రతి ఒక్కరూ అన్నదాన కార్యక్రమానికి సహకరించాలని కోరారు. అన్నదానం చేసే వారికి అమ్మవారి కరుణా కటాక్షాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఫోటోగ్రాఫర్‌కు తీవ్ర గాయాలు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
మండల కేంద్రంలో బైక్ అదుపు తప్పి ఓ వ్యక్తి కి తీవ్ర గాయాలైన ఘటన చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండల కేంద్రం కు చెందిన కైలాసపు రేణుకుమార్ (40) అనే ఫోటోగ్రాఫర్ ఆదివారం బైక్ పై వెళుతుండుగా...రామాలయం దేవాలయం సమీపంలో అదుపు తప్పి రోడ్డు పై పడటంతో తీవ్ర గాయాలైయ్యాయి. స్థానిక ప్రభుత్వ హస్పిటల్ లో ప్రధమ చికిత్స చేయించి..మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు.

# పెనుబల్లి ఎంపీపీ సీటు ఎస్టికి కేటాయింపు

## – ఖరారైన ఎంపీటీసీ రిజర్వేషన్లు.




**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**
పెనుబల్లి మండలానికి సంబంధించిన ఎంపీటీసీ రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. ఎంపీపీ ఎస్టీకి కేటాయిం చారు. జనరల్ అయితే సత్తా ఏంటో చూపించుకోవాలని వేచి చూస్తున్న ఆశావహులకు నిరాశ ఎదురయింది. త్వరలో జరగనున్న ఎంపీటీసీ ఎన్నికలకు రిజర్వేషన్ ల ప్రక్రియ పూర్తి అయింది. మండలంలో మొత్తం 15 స్థానాలు ఉండగా యస్ టి మహిళకు ఒకటి, యస్ సి మహిళ కు ఒకటి, బిసి మహిళ కు మూడు, జనరల్ ఒకటి, యస్ టి జనరల్ ఒకటి, యస్ సి జనరల్ రెండు, బిసి జనరల్ మూడు, జనరల్ రెండు స్థానాలు కేటాయించారు. ఎరుగట్ల యస్టి మహిళ, కొండ్రుపాడు యస్ టి జనరల్, లింగగుడెం యస్ సి జనరల్, వి యం బంజర యస్ సి జనరల్, తాళ్లపెంట యస్ సి మహిళ, ఆర్ సి బంజర బి సి జనరల్, గౌరరం బి సి జనరల్,గణేష్ పాడు బి సి జనరల్, మండలపాడు బి సి జనరల్, టేకులపల్లి బి సి జనరల్, కుప్పెనకుంట్ల బి సి జనరల్, పెనుబల్లి జనరల్ మహిళ, చింతగుడెం జనరల్ మహిళ, లంకపల్లి జనరల్ మహిళ, కారాయి గూడెం జనరల్ కేటాయించారు. ఇదిలా ఉండగా ఎంపీపీ యస్ టి జనరల్ కు కేటాయించటంతో కేవలం రెండు చోట్ల మాత్రమే అవకాశం ఉంది. కొండ్రుపాడు, ఎరుగట్ల సీట్లు యస్టి లకు అవకాశం ఉంది. ఎంపీపీ పదవి దక్కించు కునే ఆరెండ్లు స్థానాల్లో మాత్రమే అవకాశం ఉంది. ఎంపీపీ కుర్చీ ఎవరిని వరిస్తుందో ఎందుకు మరి కొంతకాలం వేచి ఉండాల్సిందే....

# గిడ్డంగుల సంస్థ గోడౌన్ లోని సన్న బియ్యాన్ని పరిశీలించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..



**సూర్య న్యూస్ వైరా ఆర్సి :-**
వ్యవసాయ మార్కెట్ లోని గిడ్డంగుల సంస్థ గోడౌన్ లను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తనిఖీ చేశారు.. గోడౌన్ లో ఉన్న సన్న బియ్యాన్ని పరిశీలించి,వాటి నాణ్యతను,నిల్వలను పరిశీలించారు.. ముఖ్యంగా రేషన్ దుకాణాలకు సరఫరా చేయాల్సిన సన్న బియ్యం సరిగ్గా ఉందా లేదా అని తనిఖీ చేశారు..గోడౌన్ లో తీసుకోవలసిన జాగ్రత్తలను సూచించారు..ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,టీపిసిసి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు..

# అక్రమ ఇసుక రవాణాపై దమ్మపేట యస్ ఐ సాయి కిషోర్ రెడ్డి ఉక్కు పాదం..

## -మూడు లారీలు సీజ్ ముగ్గురుపై కేసు నమోదు..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) -**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కొవ్వూరు ఇసుక ర్యాంపు నుండి మండలానికి అక్రమంగా ఇసుక రవాణా అవుతున్న నేపథ్యంలో ఇసకాసురులపై నిఘా పెంచిన స్థానిక ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డి ఇసుక అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపుతున్నారు. ఈ క్రమంలోనె మండల పరిధిలోని ముష్టిబండ గ్రామ శివారులో ఆదివారం ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తున్న మూడు లారీలను స్థానిక స్టేషన్ కు తరలించి, ఇసుక తరలిస్తున్న లారీ డ్రైవర్లపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపారు. అంతేకాకుండా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

# చేప పిల్లలు వొద్దు, నగదు బదిలీ ముద్దు



**రఘునాథపాలెం-సూర్య మేజర్ న్యూస్.....**
ముదిరాజ్ మత్యకారులను నిర్లక్ష్యం చేస్తున్నా రేవంత్ రెడ్డి ప్రభుత్వం.
ముదిరాజ్ యువసేన రాష్ట్ర ఉపాధ్యక్షులు లేళ్ళ లక్ష్మణ్ ముదిరాజ్.ముదిరాజ్ మత్యకారులకు ఇచ్చే నాసిరకం చేప పిల్లల బదులు నేరుగా ముత్యకార సోసైటిలకు నగదు బదిలీ చేయాలి అని ప్రభుత్వాని డిమాండ్ చేస్తున్నా,చెరువులు, నిండు కుండాల నిండితే ఇంతవరకు ముదిరాజ్ మత్యకారులకు ఇచ్చే చేప పిల్లలను సకాలంలో పంపిణీ చేయకపోవడం సిగ్గుచేటు, ఇచ్చేది నాసిరకం చేప పిల్లలు దానిలో మళ్ళీ సమయానికి ఇవ్వకపోగా ముదిరాజ్ మత్యకారుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం. అందుకే తెలంగాణ ముదిరాజ్ యువసేన తరుపున మత్యకారుల సోసైటిలకు నేరగా నగదు బదిలీ చేయాలి అని డిమాండ్ చేస్తున్నాం, లేని పక్షంలో ముదిరాజ్ యువసేన తరుపున ఖమ్మం జిల్లా మత్యశాఖ కార్యాలయానికి ముట్టడి చేస్తాం అని హెచ్చరిస్తున్నా.

# డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు పై రైతుల్లో విస్తృత చర్చ జరగాలి

**-తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు,పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు**

**సూర్య మేజర్ న్యూస్ వైర టౌన్:-**

వైరా:- విదేశాల నుంచి గోధుమలు బియ్యం దిగుమతి చేసుకుంటేనే ప్రజలకు నాలుగు మెతుకులు నోట్లోకి వెళ్లే దశలో ఉన్న భారతదేశ వ్యవసాయాన్ని స్వయం సమృద్ధిగా అభివృద్ధి చేసిన హరిత విప్లవ పితామహుడు డాక్టర్ స్వామినాథన్ అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, వైరా పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు అన్నారు.ఆదివారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో బోడేపూడి భవన్ లో హరిత విప్లవ పితామహుడు డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ ద్వితీయ వర్ధంతి నిర్వహించారు ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు మాట్లాడుతూ దేశంలో ఆహార ఉత్పత్తులు గణనీయంగా పెరుగుదలకు డాక్టర్ స్వామినాథన్ నార్మల్ బొర్లాంగ్ తో కలిసి చేసిన కృషి ఫలితంగా వ్యవసాయ ఉత్పత్తులలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయని అన్నారు వైద్య విద్య కుటుంబం నుంచి వచ్చిన వైద్యశాస్త్రంలో కాకుండా వ్యవసాయ జనుశాస్త్రాల్లో ఉన్నత విద్య అభ్యసించి సివిల్ సర్వీస్ కి ఎంపికైన ఐపీఎస్ ఆఫీసర్ గా కొనసాగే అవకాశం ఉన్నప్పటికీ దేశంలో ఉన్న కరువు పరిస్థితుల నేపథ్యంలో ఆహార ఉత్పత్తుల పెంపుదలకు అధిక దిగుబడుల వంగడాలను సృష్టించేందుకు కృషిచేసి హరిత విప్లవ పితామహుడుగా కీర్తి పొందారని అన్నారు ప్రపంచీకరణ నేపథ్యంలో దేశంలో సంభవించిన రైతులు ఆత్మహత్యల నేపథ్యంలో వ్యవసాయ సంక్షోభాన్ని పరిష్కరించేందుకు మన్మోహన్ సింగ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జాతీయ వ్యవసాయ కమిషన్ నేతృత్వం వహించిన డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ వ్యవసాయ రంగ అభివృద్ధికి రైతుల ఆర్థిక అభివృద్ధికి ముఖ్యమైన ఐదు సిఫార్సులు నివేదిక రూపంలో ప్రభుత్వానికి అందజేయడం జరిగిందని అందులో ప్రధానమైనది మద్దతు ధరల ప్రక్రియలో జరుగుతున్న లోపాలను సరిదిద్ది సమగ్ర ఉత్పత్తి ఖర్చుకి అదనంగా 50% కలిపి కనీస మద్దతు ధర నిర్ణయించాలని గుర్తు చేశారు దీనితోపాటు దేశంలో రైతులకు తక్కువ వడ్డీ రుణాలు లభించేలా ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని సూచించారని భూమి హక్కులు రైతులకు కల్పించాలని సమగ్ర భూ సంస్కరణ విధానాన్ని పాటించాలని



సాగుభూములు కార్పొరేట్ కంపెనీలకు పారిశ్రామిక కంపెనీలకు బదలాయిపు చేసేటప్పుడు నిర్దిష్టమైన విధానాన్ని పాటించాలని అందుకు నోడల్ ఏజెన్సీ ఏర్పాటు చేసి రైతులకు రక్షణగా నిలబడాలని అడవి భూములు కార్పొరేట్ కంపెనీలకి ధారథత్వం చేయకూడదని కంపెనీ సూచించాయని ప్రభుత్వాలు పట్టించుకోవట్లేదు అని అన్నారు పంటల భీమా పథకాన్ని రైతు ప్రయోజనాలు అనుగుణంగా రూపొందించాలని భీమా నిధిని జాతీయ స్థాయిలో ఏర్పాటు చేయాలని కమిషన్ కోరిందని, సమగ్ర నీటి విధానాన్ని రూపొందించి సమాన స్థాయిలో రైతులకు సాగునీరు అందే విధానాన్ని ఏర్పాటు చేయాలని కమిషన్ పేర్కొంది, వ్యవసాయ రంగాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి జాబితాలో చేర్చాలని అనేక సూచనలను పాలక ప్రభుత్వాలు పట్టించుకోవటం లేదని అందుకే తిరిగి రైతాంగం అప్పుల భారం పడి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. డాక్టర్ స్వామినాథన్ కమిషన్ ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలతో సరితూగే ఆదాయం రైతులకు లభించే విధంగా జాతీయ వ్యవసాయ విధానం ఉండాలని అభిలాసించిందని నివేదిక వచ్చి 19 సంవత్సరాలు అవుతున్న అమలకు నోచుకోలేదని స్వామినాథన్ కమిషన్ నివేదికపై రైతులతో విస్తృతమైన చర్చ జరిపి అమలు కోసం రైతాంగాన్ని సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి,మహిళా రైతు కో కన్వీనర్ బొంతు సమత, కౌలు రైతుల సంఘం జిల్లా నాయకులు యనమద్ది రామకృష్ణ. మాజీ సర్పంచ్ పారుపల్లి కృష్ణారావు, సిఐటియు జిల్లా నాయకులు తోట నాగేశ్వరరావు రైతు సంఘం సీనియర్ నాయకులు , పైడిపల్లి సాంబశివరావు, సంక్రాంతి పురుషోత్తం గండగలపాడు గ్రామ కమిటీ కార్యదర్శి కామినేని రవి, సుందరయ్య నగర్ అధ్యక్షులు పాసంగులపాటి చలపతిరావు, మల్లెంపాటి ప్రసాద్. కొంగర సుధాకర్, మేడూరు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు

# ఏజన్సీ సమస్యలు పట్టని ప్రభుత్వం

**-అధ్వానంగా రహదారులతో అవస్థలు**

**-సమస్యలపై సీపీఐ(ఎం) పాదయాత్ర**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్28) సింగరేణి మండలంలోని ఏజన్సీ ప్రాంతాలలో సమస్యలు ప్రభుత్వాని పట్టటం లేదని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు,మండల కార్యదర్శి కే.నరేంద్ర లు విమర్శించారు. మాణిక్యారం ఉమ్మడి గ్రామపంచాయతీలో సమస్యలపై ఆదివారం సీపీఐ(ఎం)ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహి ంచారు. మొట్లగూడెం నుండి మాణిక్యారం వరకు పాదయాత్ర సాగింది. మాణిక్యారం, చింతలపాడు, మొట్లగూడెం, కొత్తగుంపు గ్రామాల్లో సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా రహదారి, రైల్వే అండర్ బ్రిడ్జీలో నిల్వ నీటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామస్తులు పాదయాత్ర బృందానికి తెలిపారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు మాట్లాడుతూ మాణిక్యారం మొట్లగూడెం గ్రామాల మధ్య ఆరు కిలోమీటర్ల రహదారి అసంపూర్తిగా మిగిలి అవస్థలు పాలు చేస్తుందన్నారు. ఈ రహదారికి ఫారెస్టు అనుమతుల ఆటంకం, బిల్లులు చెల్లింపుల జాప్యం వంటి కారణాలతో నిలిచిపోతూ వస్తుందన్నారు. 15 ఏండ్లుగా ఈ రహదారి పనులు సాగటం లేదన్నారు. ప్రస్తుతం కంకర వేసి బీటీ ఆగి పోయిందన్నారు. రైల్వే శాఖ కారేపల్లి-చీమలపాడు రైల్వే ట్రాక్ చింతలపాడు వద్ద ఉన్న రైల్వే గేటు ను తొలగించి అండర్ బ్రిడ్జీ నిర్మాణం చేసిందన్నారు. ఈ బ్రిడ్జీతో చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలకు మరింత బాధలు తప్పటం లేదన్నారు. వర్షాకాలంలో నిరంతరంగా అండర్ రైల్వే బ్రిడ్జీలో నీరు నిల్వ ఉండి రాక పోకలు సాగటం లేదన్నారు. ప్రయాణికులతో పాటు చేను పనులకు వెళ్లటానికి రైతులు నడుము లోతు నీటిలో నుండి వెళ్ళాల్సి వస్తుందని తెలిపారు. గతంలో అండర్ బ్రినీటిలో పడి బాలుడు మృతి ఘటన ఉందన్నారు.బ్రిడ్జీలో నీరు నిల్వ లేకుండా రైల్వే శాఖ చూడాలన్నారు. ఊట్కూర్%-%ఎర్రబోడు%-%గాదెపాడు ఆర్టీసీ బస్ నిలిచివేశారని దానిని పునరుద్దించాలని డిమాండ్ చేశారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఏజన్సీలో ప్రజలు ఎదర్కొంటున్న సమస్యలపై స్పందించి పరిష్కారం చూపాలన్నారు. పరిష్కారం కాకుంటే బాధిత గ్రామాల ప్రజలను సమీకరించి పోరాటాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు,డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆదెర్ల వినయ్ కుమార్, దారావత్ వినోద్, సీపీఐ(ఎం)మండల నాయకులు కే.ఉమావతి,కరపటి సీతారాములు,పోతర్ల నాగేశ్వరరావు, భూక్యా ఈర్యా, గుగులోత్ బాబురావు,వాంకుడోత్ సతీష్, దూడా రాములు, వాంకుడోత్ బాబురావు, భూక్యా నాగేశ్వరరావు, వల్లపు లింగయ్య, రమేష్,రాజమ్మ,వీరమ్మ, సునిత,సూరమ్మ పాల్గొన్నారు.

## అంబటికీ అభినందనలు వెలువ......



**చింతకాని సూర్య మెజర్ న్యూస్:**

మత్కేపల్లి నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమించబడిన అంబటి వెంకటేశ్వరరావు పాలకవర్గ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఇనుకుల్లా నాగసూరారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల మాజీ ఉపాధ్యక్షులు ఉపాధ్యక్షులు మాజీ గ్రంథాలయ కమిటీ డైరెక్టర్ చింతకాని మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎనుముల చలమారెడ్డి %శ్రీ% అభినందనలు తెలియజేశారు. మార్కెట్ నిర్మాణ పనులను వేగవంతం చేసి ముదిగొండ చింతకాని మండలాల రైతులకు అందుబాటులోకి తేటానికి కృషి చేయాలని నూతనంగా నియమించబడిన చైర్మన్ పలకవర్గ సభ్యులను వారు కోరారు.

## వివిధ గ్రామాల్లో బతుకమ్మ వేడుకలు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని వివిధ గ్రామాలలో బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. మహిళలు బతుకమ్మ ను ఎత్తుకుని ఆటా,పాటలతో సందడి చేస్తున్నారు. నేలకొండపల్లి, సింగారెడ్డిపాలెం, రాజేశ్వరపురం, బైరవునిపల్లి, చెరువుమాధారం, గువ్వలగూడెం తదితర గ్రామాలలో సంబురాలు ఘనంగా జరుగుతున్నాయి.మండల కేంద్రంలోని కట్టలమ్మ చెరువు దగ్గర ముత్యాలమ్మ దేవాలయం వద్ద ఆదివారం అన్నదాన కార్యక్రమం ను నిర్వహించారు.ఈ కార్యక్రమ ంలో మాజీ ఎంపీటీసీ శీలం వెంకటలక్ష్మి,మాదాసు ఆదాం ,అరుణ్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి గ్రామంలోని పెద్దమ్మ తల్లి ఆలయ ధర్మకర్త ప్రత్యేక పూజలు..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి కారేపల్లి సెప్టెంబర్28) సింగరేణి గ్రామంలోని శ్రీ పెద్దమ్మతల్లి అమ్మవారిని దర్శించుకొన్న మండెపూడి రాణి శ్రీనివాసరావు కుటుంబ సమేతంగా అమ్మవారికి చీరె గాజులు పూలుపండ్లు ,పసుపు,కుంకుమ సమర్పించిన్నారు. పెద్దమ్మతల్లి దేవాలయ నిర్మాణ ధర్మ కర్త మండేపూడి రాణిశ్రీనివాస్రవు దంపతులు ఆదివారం ప్రత్యేకంగా పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకుని పెద్దమ్మతల్లి ఆశీస్సులు పొందారు.

# అభివృద్ధి సంక్షేమ మార్గంలో రాష్ట్ర ప్రభుత్వం..

## -అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్ 28)రాష్ట్రంలోని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అభివృద్ధి,పేదల సంక్షేమ మార్గం నడుస్తుందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ అన్నారు.కారేపల్లి మండలంలో వివిధ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల స్వంతింటి కల ఇందిరమ్మ ఇంటితో సాకారం చేస్తున్నారన్నారు.గత ప్రభుత్వ హయాంలో 10 ఏండ్లు ఎదురు చూచిన అర్హులైన వారికి డబల్ బెడ్ రూమ్ అందలేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లులేని పేదలను గుర్తించి వారికి విడుతల వారిగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయటమే కాక బిల్లులు ఎప్పటికప్పుడు విడుదల చేస్తుందన్నారు. ఆకాలవర్షాలతో నష్టపోయిన రైతుల పంటలను సర్వే చేయించి వారికి పరిహారం ఇవ్వటానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నాసిరకమైన బతుకమ్మ చీరలను పంపిణి చేసిందని,నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆడపడుచులు ఆనందించేలా నాణ్యమైన చీరలను అందిస్తుందన్నారు. ప్రజాశీర్వాదంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం యూరియా కొరత సృష్టిస్తుందని దానిని అధికమించటానికి రాష్ట్రం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు పోతుందన్నారు. సింగరేణి మండలం బీటీ రోడ్ల పనులకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ శంకుస్థాపన



చేశారు. భాగ్యనగర్‌తండా నుండి పోలంపల్లి వరకు రూ.80 లక్షలతో చేపట్టనున్న బీటీ రోడ్డు, భజ్యాతండా%-%గిద్దవారిగూడెం వరకు రూ.170 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.పనులు నాణ్యత లోపాలు లేకుండా గ్రామస్తులు పర్యవేక్షించాలని కోరారు.ఈకార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు దుగ్గినేని శ్రీనివాసరావు,ఎంపీడీవో పీ.శ్రీనివాసరావు,కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల,తలారి చంద్రప్రకాశ్,బానోత్ రాంమూర్తి,బానోత్ దేవ్లానాయక్,ఇమ్మడి తిరుపతిరావు,మేదరి వీరప్రతాప్,దారావత్ భద్రునాయక్,గడ్డం వెంకటేశ్వర్లు, పెద్దబోయిన ఉమాశంకర్,ఆలోత్ ఈశ్వరీనందరాజ్, బానోత్ రూప్ల,అజ్మీర ఈర్యా, కిలారి అప్పారావు, దారావత్ హేమలత బాలాజీ, అజ్మీర హేమ్లానాయక్, హట్కర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని దువా చేయండి..

## -అల్లాహ్ కృపతో ఉమ్రా (మక్కా) యాత్ర విజయవంతం కావాలి.

## -ఖాజీ నైముద్దీన్ సాహెబ్ కు ఆర్.పీ.వీ. జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి ఆధ్వర్యంలో ఘన సత్కారం...

**ఖమ్మం రూరల్ సూర్య మెజార్ న్యూస్:**



ప్రజలందరూ సుఖశాంతులతో ఆయు ఆరోగ్యాలతో వర్ధిల్లాలని దువా చేయాలని, అల్లాహ్ కృపతో ఉమ్రా (మక్కా) యాత్ర విజయవంతం కావాలని రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆల్ ఇండియా ముస్లిం మైనార్టీ సంస్థ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి అన్నారు.. ఆదివారం మహబూబాబాద్ జిల్లా నరసింహుల పేట మస్జిద్ ఎ మహబూబియ ఖాజీనైముద్దీన్ సాహెబ్ కు ఆర్.పీ.వీ. సంస్థ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి ఆధ్వర్యంలో (గుల్పోషి, షాల్పోషి ) సత్కార కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా సయ్యద్ సాదిక్ అలీ మాట్లాడుతూ.. ప్రపంచ మానవాళి సుఖ శాంతులతో ఉండాలని, ప్రతి ఒక్కరు పుణ్యకార్యాలు చేస్తూ... ఇహ, పర లోకాలలో సాఫల్యం పొందాలని, జీవన యాన%శీ%లో ఉమ్రా, హజ్ యాత్రలు తప్పనిసరి అని ఆయన అన్నారు. ఉమ్రా, హజ్ యాత్రల అంశంలో వారి వారి ఆర్థిక స్థితి ప్రకారం నిర్దేశించబడి%శీ%దన్నారు. గుల్పోషి, షాల్పోషి సత్కార కార్యక్రమంలో ఆర్పీవి డోర్నకల్ ఇంచార్జి జనాబ్ జహంగీర్ సాహెబ్, పాలేరు నియోజక వర్గ ఇంచార్జి డాక్టర్ నజీరుద్దీన్, తిరుమలాయపాలెం మండల అధ్యక్షులు సయ్యద్ సైదా, కూసుమంచి మండల అధ్యక్షులు కలిమ్, తహర్ సాహెబ్, అంజాద్ సాహెబ్, జాఫరుద్దీన్ సాహెబ్, కారి హారూన్ రషీద్ సాహెబ్, నరసింహులపేట ఆర్ పి వి అధ్యక్షులు కాజా మొహియుద్దీన్ సాహెబ్, , మస్జిద్ ఎ మహబూబియ నరసింహులపేట ఖాజీ నైముద్దీన్ సాహెబ్, దిగర్ ఆహ్బాబ్ తదితరులు పాల్గొన్నారు.

---

# పూర్వ విద్యార్థుల అపురూప కలయిక

## గీతాంజలి విద్యాలయం 2004-2005 పదవ తరగతి బ్యాచ్

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ సెప్టెంబర్ 28 :**

ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడే కలిశాము చదువులమ్మ చెట్టు నీడలో అంటూ ఖమ్మం జిల్లా కల్లూరు గీతాంజలి హై స్కూల్ లో 2004-2005 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం నాడు కల్లూరు పట్టణంలో నక్షత్ర రెస్టారెంట్ లో ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు వివిధ గ్రామాల, పట్టణాల లో స్థిరపడిన వారంతా ఒకే చోటుకు చేరుకొని ఆప్యాయంగా పలకరించుకున్నారు ఒకరి నొకరు ఆ లింగనము చేసుకొని నిక్ నేమ్ తో పిలుచుకున్నారు వారందరూ చదువుకున్న రోజులలో చేసిన అల్లర్లు, తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సుమారు 20 సంవత్సరాలు తర్వాత మనమందరం ఇలా కలుసుకోవడం చాలా సంతోషంగా ఉంది అంటూ ఆనందభాష్పాలతో పండుగ




వాతావరణం లో ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. వివిధ హోదాలో పూర్వ విద్యార్థులు స్థిరపడి ఉన్నారని ఇంకా మరిన్ని విజయాలు సాధించాలని కోరుకున్నారు. తమకు విద్య నేర్పిన ఉపాధ్యాయులను గుర్తు చేసుకుంటూ , చిన్ననాటి రోజుల్లో ఆడుకున్న ఆటలు, సాధించిన విజయాలను చెప్పుకుంటూ ఈ అపూర్వ విద్యార్థుల కలయిక సమ్మేళనం రోజును ఒక అమూల్యమైన రోజుగా జీవితంలో మర్చిపోని రోజు అని తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# 23వ డివిజన్లో మహాన్నదాన కార్యక్రమం

## -ప్రారంభించిన సోమ అశోక్

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**



ఖమ్మం: దసరాలో పురస్కరించుకొని దేవి నవరాత్రి ఉత్సవాల భాగంగా ఖమ్మం నగరం 23వ డివిజన్లో ఖమ్మం నగర ఉప్పర సంఘం అధ్యక్షులు సోమ అశోక్ ఆదివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా ఉత్సవాలలో భాగంగా గత ఆరు సంవత్సరాల నుండి అమ్మవారిని ప్రతిష్టింపజేసి ప్రతిరోజు విశిష్ట పూజలతో పాటు కుంకుమ పూజలు, సరస్వతి పూజలతో పాటు ప్రతిరోజు అమ్మవారిని కొత్త రూపంలో అలంకరించడం జరుగుతుందన్నారు. శ్రీ దుర్గ భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం అమ్మవారికి నవరాత్రి ఉత్సవాలు జరిపి ఒకరోజు అన్నదాన కార్యక్రమం చేయడం పరిపాటిగా వస్తుందన్నారు. అందులో భాగంగా ఆదివారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో వందలాది భక్తులు పాల్గొని విజయవంతం చేసారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు ఆంజనేయులు, సాయి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మాణిక్యారంలో ఐద్వా బతుకమ్మ సంబురాలు

## -ఐక్యతకు చిహ్నం బతుకమ్మ పండుగ..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్ 28) మండల ంలోని మాణిక్యారంలో ఆదివారం ఐద్వా ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలను జరిపారు. మనువాదాన్ని వ్యతిరేకిద్దాం-మహిళ హక్కులపై పోరాడుదాం.. అంటూ బతుకమ్మ సంబురాలను జరిపారు. మహిళలు బతుకమ్మలను పేర్చి గ్రామకూడలీలో ఉంచి పాటలు పాడుతూ, నృత్యం చేస్తూ సంబురాం జరిపారు. ఈసందర్భంగా ఐద్వా మండలకార్యదర్శి కే.ఉమావతి మాట్లాడుతూ.. మహిళ ఐక్యతకు చిహ్నం బతుకమ్మ అని అన్నారు.తెలంగాణ సాయుధ పోరాట కాలంలో బతుకమ్మ కులమతాలకు అతీతంగా ప్రజలకు ఐక్యం చేసిన పండుగని అన్నారు.ఆదే స్పూర్తితో నేటి సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న వివక్షత, వేధింపులపై పోరాటాలకు మహిళలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఐద్వా నాయకురాళ్లు మేకల స్వరూప,పోతర్ల సునిత, రేపాకుల సుగుణమ్మ, బూసరాజు నాగమణి, వల్లపు వీరమ్మ,రాజమ్మ, సక్కుబాయి,రమ్య, మౌనిక,సాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గిడ్డంగుల సంస్థ గోడౌన్ లోని సన్న బియ్యాన్ని పరిశీలించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..

**సూర్య న్యూస్ వైరా ఆర్సి :-**



వ్యవసాయ మార్కెట్ లోని గిడ్డంగుల సంస్థ గోడౌన్ లను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తనిఖీ చేశారు.. గోడౌన్ లో ఉన్న సన్న బియ్యాన్ని పరిశీలించి,వాటి నాణ్యతను, నిల్వలను పరిశీలించారు.. ముఖ్యంగా రేషన్ దుకాణాలకు సరఫరా చేయాల్సిన సన్న బియ్యం సరిగ్గా ఉందా లేదా అని తనిఖీ చేశారు..గోడౌన్ లో తీసుకోవలసిన జాగ్రత్తలను సూచించారు..ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,టీపిసిసి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు..

# ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయండి

**–భగత్ సింగ్ జయంతి సందర్భంగా ఏఐవైఎఫ్ ఘన నివాళి**

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

దేశానికి నిరుద్యోగ సమస్య పెను సవాలుగా మారిందని ఇటువంటి పరిస్థితుల్లో భగత్సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ చట్టాన్ని రూపొందించి నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించాలని అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ డిమాండ్ చేశారు. విద్యకు తగిన ఉపాధి అన్నది పోయి అసలు ఉపాధే కరువైందని దేశ వ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక కోట్లాది మంది –యువశక్తి నిర్వీర్యమవుతుందన్నారు. భగత్సంగ్ 118వ జయంతిని ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్లో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో –నిర్వహించారు. భగత్సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ భారతదేశం నిరంతరం మననం చేసుకోవడంతో పాటు యువత భగత్సంగ్ను స్ఫూర్తిగా తీసుకుని పని చేయాలన్నారు. 23 ఏళ్లకే దేశం కోసం ప్రాణాన్ని తృణప్రాయంగా భావించిన భగత్ సింగ్ –యువతకు ఆదర్శం కావాలన్నారు. దేశం సంక్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నదని నిరుద్యోగం, మత ఉన్మాదం, పెరుగుతున్న కార్పొరేటీకరణ, ఆర్థిక అంతరాలు ఇబ్బందికరంగా మారాయన్నారు. వీటిపై యువత పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. పాలక వర్గాలు కేవలం ఓట్ల రాజకీయాలు చేస్తున్నాయి తప్ప యువ –శక్తిని దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు రూపొందించడం లేదని రామకృష్ణ ఆరోపించారు. ప్రభుత్వం రంగం వట్టిపోయి ప్రైవేటు రంగం దిన దిన ప్రవర్ధమానమవుతున్న దశలో యువత కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.



వలసలు పెరిగిపోతున్నాయని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వట్టిపోతు న్నాయన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో సమరశీల పోరాటాలు మాత్రమే పరిష్కారం చూపగలవని రామకృష్ణ తెలిపారు. సమరశీల పోరాటాలకు "యువతను సన్నద్ధం చేయడమే భగత్సింగ్కు ఇచ్చే సరైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు మద్దోజు శ్రవణ్ కుమార్, మామిళ్ల శ్రీనాథ్ రెడ్డి, మామిడాల కిరణ్, ఆముదాల వెంకన్న, రఫీ, వీరబాబు, అజయ్, సూరి, ఖాసీం, శివ, గణేష్ పాల్గొన్నారు.

# గుంతల మయంగా మారిన రోడ్

**– పరిశీలించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్**

**ఖమ్మం రూరల్ సూర్య మెజార్ న్యూస్:**



ఆదివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఏదులాపురం నందు 31 వ వార్డ్ ఏదులాపురం నుండి ముత్తగూడెం వెళ్ళు ప్రధాన రహదారి గుంతలమయంగా మారి ప్రమాధాకరంగా ఉందని తద్వారా స్థానిక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ విషయం తెలుసుకొని వెళ్లి ఆ రహదారిని పరిశీలించి త్వరలోనే రోడ్ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని అన్నారు. ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎన్ పి. చారీ, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి. సురేష్, పసుపులేటి. సత్యనారాయణ,వెంపటి వెంకన్న, సురేష్ రెడ్డి,వెర్పుల. వీరయ్య, రాము తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ క్రాస్ రోడ్ ఆడపడుచులకు బతుకమ్మ కానుకగా సౌండ్ సిస్టం అందజేసిన భూక్యా సురేష్ నాయక్

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**



ఆదివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల 29 వ వార్డు టేకుచెట్ల బజార్ నందు తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ సందర్భంగా ఆడపడుచులకు కానుకగా సౌండ్ సిస్టం కొరకు 10,000/– రూపాయలు అందించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. ఈ కార్యక్రమం లో వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మా కమిటీ చైర్మన్ ఎన్. పి. చారీ,మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి సురేష్,వెంపటి వెంకన్న, కె. సురేష్ రెడ్డి, ఏ. రాము, ఉప్పలయ్య, వెంకన్న గౌడ్, టీచర్ రాములు నాయక్ స్థానిక ఆడపడుచులు పాల్గొన్నారు.

# నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలి

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

పింజరమడుగు చిన్న చెరువులో విష ప్రయోగం చేసిన నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని మత్స్య సహకార సొసైటీ సభ్యులు డిమాండ్ చేశారు. చెరువు వద్ద మృతి చెందిన చేపలను చూసి ఆవేదన చెందారు. కష్టపడి పెంపకం చేస్తున్న చేపలను కొందరు కక్షపూరితంగా చేపల చెరువులో మందు కలిపేరన్నారు. ప్రభుత్వం స్పందించి తమను ఆదుకోవాలని కోరారు.



# నూతన వధూవరులకు శుభాకాంక్షలు..:ఆర్.పి.వి..

**–జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి.**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**



నూతన వధూవరులు అమాన్ – అస్మా ల వలిమా (రిసెప్షన్) వేడుక ఖమ్మం జిల్లా కేంద్రంలోని గుర్రం జగన్మోహన రావు ఫంక్షన్ హాల్లో ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది.. ఈ సందర్భంగా. రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆల్ ఇండియా ముస్లిం మైనార్టీ సంస్థ ఫౌండర్, జాతీయ అధ్యక్షులు వారి ఆర్గనైజేషన్ మిత్ర బృందంతో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు..శుభాకాంక్షలు తెలిపిన వారిలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక డోర్నకల్ ఇంచార్జ్ జనాబ్ మహమ్మద్ జహంగీర్, పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ నజీరుద్దీన్, తిరుమలాయపాలెం మండల అధ్యక్షులు సయ్యద్ సైదా, కూసుమంచి మండల అధ్యక్షులు కలీం, జర్నలిస్టు జానీ పాషా, ఖమ్మం టూ టౌన్ బాధ్యులు అల్లా బఖష్ తదితరులున్నారు..

# మధిర నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన

**–చేసిన రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు**

**బోనకల్, సెప్టెంబర్–28 సూర్య మేజర్ న్యూస్:**



రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు బోనకల్ మండలం నారాయణపురం వద్ద మధిర నియోజకవర్గ పలు అభివృద్ధి పనులకు ఆదివారం శంఖుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు.ఈ సందర్భంగా రూ. 333 లక్షల వ్యయంతో రావినూతల నుండి చిన్నబీరవల్లి వయా నారాయణపురం బీటీ రోడ్ నిర్మాణ పనులకు, తూటికుంట్ల ఎస్సీ కాలనీలో రూ. 66 లక్షల వ్యయంతో నిర్మించే అంతర్గత సిసి రోడ్ నిర్మాణ పనులకు, చింతకాని మండలంలో రూ. 695 లక్షల వ్యయంతో మత్కేపల్లి నుండి తిర్లాపురం రోడ్డు పునర్నిర్మాణం పనులు, నాగిలిగొండ ఎస్సి కాలనీలో 85 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, పాతర్లపాడు ఎస్సి కాలనీలో 85 లక్షల వ్యయంతో లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, కోమట్లగూడెం ఎస్సి కాలనీలో 70 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, తిమ్మినేనిపాలెం ఎస్సి కాలనీలో 62 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, చింతకాని ఎస్సి కాలనీలో 44 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, మత్కేపల్లి ఎస్సి కాలనీలో 36 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, నరసింహాపురం ఎస్సి కాలనీలో 18 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, రైల్వే కాలనీ నాగులవంచ లో 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు, తిమ్మినేనిపాలెం లో 12 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ కేంద్ర భవన నిర్మాణ పనులకు, ముదిగొండ మండలంలో వల్లపురం ఎస్సి కాలనీలో 63.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, గోకినేపల్లి ఎస్సి కాలనీలో 44 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, వల్లభి ఎస్సి కాలనీలో 41.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, సువర్ణాపురం ఎస్సి కాలనీలో 34 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, చిరుమర్రి లో 12 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు, మధిర మండలంలో సిరిపురం ఎస్సి కాలనీలో 170 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు,నిధానపురం ఎస్సి కాలనీలో 88 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, మహాదేవపురం ఎస్సి కాలనీలో 142 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, రాయపట్నం లో 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు, నిధానపురం, మాటూరు–1, మాటూరు–3 లలో 36 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ భవన కేంద్రాల నిర్మాణ పనులకు శంఖుస్థాపన, మహాదేవపురం లో 36 లక్షలతో నిర్మించిన ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్ర భవనానికి ప్రారంభోత్సవం చేశారు.ఈ కార్యక్రమంలో కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి, ఆర్ అండ్ బి ఇఇ తానేశ్వర్, పీఆర్ ఇఇ మహేష్ బాబు, ఏడి అగ్రికల్చర్ విజయ్ చందర్, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ఖమ్మం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల రాజేంద్ర నగర్ 2007... 2008 పూర్వ విద్యార్థులు నేడు ఖమ్మం లోని ఒక ఫంక్షన్ హాల్ లో సమ్మేళనం నిర్వహించారు. తమకు పాఠాలు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు. నాటి గురువులైన రాయల వెంకటనారాయణ. తాళ్లూరి వేణు. సునీత. షాబుద్దీన్ గార్లను సన్మానించారు. ఒకరికొకరు నాటి తీపి జ్ఞాపకాలను పాఠశాల గత స్మృతులను నెమరు వేసుకున్నారు. వివిధ రంగాలలో అనేక ప్రాంతాలలో స్థిరపడిన విద్యార్థులు ఒకచోట కలుసుకొని నాటి విషయాలను చర్చించుకొని ఎంతో ఆనందపడ్డారు. నేటి పరిస్థితులలో ఆనాటి బీద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించాలని తీర్మానం చేశారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతుగా సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సైదులు అనిల్ అశోక్ వెంకట్ నాగరాజు సుధాకర్ శిరీష కృష్ణకుమారి ఉపేందర్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు

# మహా చండీ అలంకారంలో భక్తులకు దర్శనం

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో నిర్వహించబడుతున్న శ్రీదేవి శరన్నవ రాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడవ రోజు ఆదివారం అమ్మవారిని మహా చండీ అలంకారంలో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఉదయం 5 గంటల నుండి పాత:కాల అర్చనలు, ప్రత్యేక పూజలు, అనుస్థానములు, హెూమములు మండపారాధనలు నిర్వహించారు. అనంతరం సౌర సూక్త హెూమములు నిర్వహించారు. అనంతరం వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కార్యనిర్వహణాధికారి కొత్తూరు జగన్మోహన్ రావు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ, ప్రధాన అర్చకులు మురళీమోహన్ శర్మ, రాజీవ్ శర్మ,వెంకటరమణ, ఆలయ సిబ్బంది సోమయ్య, వంశి,మస్తాన్ పాల్గొన్నారు.

# శరన్నవరాత్రుల సందర్భంగా మహా అన్నదానం..

### -ప్రారంభించిన కారేపల్లి ఎస్సై.సాయిన్ని నవిత

**సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్ 28)**



సింగరేణి (కారేపల్లి)గ్రామంలోని శ్రీ విఘ్నేశ్వర విశ్వేశ్వర సీతారామాంజనేయ దేవాలయంలో శరన్నవరాత్రుల భాగంగా ఆదివారం అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. అన్నపూర్ణాదేవి అలంకరణలతో అమ్మవారిని అర్చకులు శాస్త్రోక్తంగా అభిషేకాలు చేసి భక్తులకు దర్శనం కల్పించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. (కారేపల్లి)ఎస్సై,సాయిన్ని నవిత ప్రత్యేక పూజలు నిర్వహించిన్నారు. ఎస్సై తన మొక్కులను చెల్లించుకున్నారు. అనంతరం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నదానం ను ఎస్సై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాతలు తోకల లింగయ్య- సుభద్ర దంపతులు, కమిటీ సభ్యులు యర్ర నరసింహారావు,యర్ర ప్రవీణ్,చౌడవరపు రమేష్,ఓరుగంటి రాజు, సుందర్ మనీయార్, గుడెల్లి శ్రీనివాసరావు, వైభవ్ మనియర్, వందన, ఆమంచ బుచ్చిబాబు,సునంద, బాలాజీ, ఉషా, కుసుమకుమారి, లావణ్య, కవిత,మాధవి, లత పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత తుమ్మల

**సూర్య ప్రతినిధి ఖమ్మం**




వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవతో.. బీటీ రోడ్లు మరియు ఫార్మేషన్ రోడ్లు 50 కోట్ల రూపాయలతోమంజూరు చేసిన సందర్భంగా ప్రెస్ మీట్ నిర్వహించిన రఘునాధపాలెం మండలం సమన్వయ కమిటీ. ఈ కార్యక్రమం రఘునాధపాలెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో. మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ వాంకుడోత్ దీపక్ నాయక్ అధ్యక్షతన మండల సమన్వయ కమిటీ, మండల ముఖ్య నాయకుల సమావేశం . ఈ కార్యక్రమమును ఉద్దేశించి ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు మాట్లాడుతూ రఘునాధపాలెం మండలం అభివృద్ధి చెందాలని దృఢ సంకల్పంతో ఇచ్చిన మాట ప్రకారం మండల అభివృద్ధి కొరకు .. అడిగిన వెంటనే సిసి రోడ్లు, ఫార్మేషన్ రోడ్లు, రైతులకు లిఫ్ట్ ఇరిగేషన్ పైప్లైన్ ద్వారా చెరువులకు నీళ్లు నింపే కార్యక్రమం ద్వారా దాదాపు 300 కోట్ల రూపాయలు రఘునాధపాలెం మండలానికి కేటాయించినందుకుగాను ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపే ధ్యేయంగా పనిచేయాలని ఇంకా మరింత అభివృద్ధికి తోడ్పడే విధంగా మండల సమన్వయ కమిటీ, సీనియర్ నాయకులు పనిచేయాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో, ఆత్మ కమిటీ చైర్మన్, దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు దేవ్ సింగ్ , రామ్మూర్తి నాయక్, బండి నాగేశ్వరావు , బండి వెంకన్న,నగేష్ లక్ష్మణ్ , సుధాకర్ , సిద్దయ్య , రాము నాయక్ , జంపా నాయక్, జోన బోయిన పాపయ్య , సుధీర్ , ప్రేమ్ కుమార్ , లింగాల మహేష్ , మండల కమిటీ నాయకులు,. తదితరులు పాల్గొన్నారు

# జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం లో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ సంబరాలు

### -ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో బతుకమ్మ సంబరాలు జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ సతీమణి ఇందు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజి శాసనమండలి సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ,నగర కాంగ్రెస్ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు,మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార ముక్తార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు,పల్లెబోయిన భారతి చంద్రం,మిక్కిలినేని మంజులనరేంద్ర, రాపర్తి శరత్, కన్నం వైష్ణవిప్రసన్నకృష్ణ,చామకూరి వెంకటనారాయణ, మదూరి ప్రసాద్, రావూరికరుణ సైధు బాబు,ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోజెడ్ల సత్యనారాయణ,పాకాలపాటి విజయనిర్మల శేషగిరి,సందర్భంగా పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ నాయకులు మాట్లాడుతూ.. బతుకమ్మ' పండుగను తెలంగాణ రాష్ట్రంలో భాద్రపదమాసం అమావాస్య నుండి తొమ్మిది రోజుల పాటు జరుపుకుంటారనీ,ఈ బతుకమ్మ (గౌరమ్మ) పండుగ లేదా సద్దుల పండుగ దసరాకి రెండు రోజుల ముందు వస్తుందనీ,తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత బతుకమ్మను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నారన్నారు.



తెలంగాణ రాష్ట్రంలో దసరా పండుగ ముందు నవరాత్రులు ప్రత్యేకమైనవి ఈ బతుకమ్మ సంబరాలు నిర్వహించడం రాష్ట్రాన్ని అధికంగా ఉంచాలని రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు పోవాలని అనేక రకాలుగా రంగు రంగుల పూలను పేర్చి అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు కొడుతూ ఒక లయతో అడుగులు వేస్తూ వలయంగా తిరుగుతూ బతుకమ్మ పాటలను పాడతారన్నారు. బొడ్డెమ్మతో మొదలు ఎంగిలిపువ్వు బతుకమ్మ, సద్దుల బతుకమ్మ.. ఇలా దేని ప్రత్యేకత దానిదే.. తొమ్మిది రోజుల పాటు కొనసాగే బతుకమ్మలను బావిలో లేదా నీటి ప్రవాహంలో నిమజ్జనం చేస్తారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అని సాగే ఈ పాటల్లో మహిళల తమ కష్ట సుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు, భక్తి, భయం మొదలైనవి ఈ పాటల్లో ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ఈ పండుగ ఎంతో ప్రాచుర్యంలోకి వచ్చింది. గత వెయ్యేళ్లుగా బతుకమ్మను తెలంగాణాలో ప్రజలు తమ ఇంటి దేవతగా పూజిస్తున్నారు. ఎన్నో చరిత్రలు, పురాణాలు మేళవిస్తారు. ఎన్నో చారిత్రక పాటలు పాడుతారు. ఈ పాటలు చాలా వినసొంపుగా ఉంటాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక ఈ బతుకమ్మ పండుగ. తెలంగాణ అస్తిత్వం బతుకమ్మలోనే ఉంది. ఈ సాంప్రదాయం ఎలా మొదలైందో చెప్పడానికి ఎన్నో కథలు ప్రచారంలో ఉన్నాయి. నవాబులు, భూస్వాముల పెత్తందారీ తనంలో నలిగిపోతున్న తెలంగాణ గ్రామీణ సమాజంలో మహిళల బతుకులు దుర్భరంగా ఉండేవి. వారి అకృత్యాలకు నలిగిపోయిన వారిని, తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్నవారిని తలచుకొని తోటి మహిళలు విచారించేవారు. వారికి ప్రతీకగా పూలను పేర్చి బతుకవమ్మా లేదా బతుకు అమ్మా అంటూ దీవిస్తూ పాటలు పాడేవారు. “బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో” పాటల వెనుక ఉండే మర్మం ఇదే. బతుకమ్మ పండగ విశిష్టతను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులవారు వివరించినారు.. కార్యక్రమంలో వారితోపాటు జిల్లా ఓ బి సి సెల్ అద్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్,జిల్లా సేవాదళ్ అద్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అద్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్,బలుసు లక్ష్మీ,ఊరుకొండ చంద్రిక, దేవత్ దివ్య,మందపల్లి నాగమణి,చల్లా ప్రతిభారెడ్డి,సుకన్య, సమీరా, భవానీ, ఏలూరి రవికుమార్ తదిత నాయకులు పాల్గొన్నారు.

---

# 56వ డివిజన్ లో చూడ ముచ్చటగా వెన్న ముద్దుల బతుకమ్మ వేడుకలు.

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



ఖమ్మం నగరం 56వ డివిజన్ విజయనగర్ కాలనీ శ్రీ షిరిడి సాయి బాబా మందిర ప్రాంగణంలో 8వ రోజు వెన్న ముద్దుల బతుకమ్మ వేడుకలను చూడ ముచ్చటగా జరుపుకున్నారు . మహిళలు , చిన్నారులు భక్తిశ్రద్ధలతో తెలంగాణ సాంప్రదాయాలతో ఉత్సాహంగా నిర్వహించారు . ఈ బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళకు నిర్వాహకులు పసుపు కుంకుమలు అందజేశారు . అనంతరం ప్రసాద వితరణ , బతుకమ్మల నిమజ్జన కార్యక్రమాలు జరిగాయి . ఈ కార్యక్రమంలో మహిళలు , కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

# అట్టహాసంగా బతుకమ్మ వేడుకలు..





కొత్తగూడెం ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్)– బతుకమ్మ కేవలం పండుగ మాత్రమే కాకుండా తెలంగాణ అస్తిత్వానికి, సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుందని, మహిళల సామాజిక కలయికను ప్రోత్సహించే ఆచారంగా నిలిచిందని జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం కలెక్టరేట్ ప్రాంగణంలో అట్టహాసంగా జరిగిన వెన్నముద్ద బతుకమ్మ ఉత్సవాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, పూలతో అలంకరించిన గౌరమ్మకు పూజలు చేసి ఉత్సవాలను ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న బతుకమ్మ వేడుకలలో భాగంగా ఇంటర్మీడియట్ శాఖ విద్యాశాఖ, ఆధ్వర్యంలో ఈ వేడుకలను విశేషంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన బతుకమ్మ పండుగలో గౌరమ్మకు పూలతో పూజించడం ప్రధాన ప్రత్యేకత అని, ఇతర పండుగల మాదిరి నైవేద్యాలకన్నా పూలనే సమర్పించడం బతుకమ్మకు ప్రత్యేక గుర్తింపును కల్పిస్తుందని పేర్కొన్నారు. పూలను పూజించే మన సంస్కృతి గొప్పదని ఆమె అన్నారు. స్త్రీల ఐక్యత, కుటుంబ సఖ్యతకు ప్రతీకగా నిలిచే వెన్నముద్ద బతుకమ్మలో చిన్నారులు, మహిళల ఉద్యోగులు పాటలు పాడి, ఆటలాడి అందరిని ఉత్సాహపరిచారు. ఈ వేడుకల్లో జిఈసిఈఓ అన్నామని, ప్రభుత్వ జూనియర్ కళాశాల ములకలపల్లి ప్రిన్సిపల్ కల్పన, విద్యాశాఖ అధికారి కార్యాలయం సిబ్బంది, కస్తూరిబా గాంధీ విద్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఏరియాలో ఘనంగా ఫ్యామిలీ డే, బతుకమ్మ సంబురాలు.




కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)– కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ లోని ఆర్.సి.ఓ.ఎ క్లబ్‌లో ఫ్యామిలి డే, బతుకమ్మ ఆటపాట సంబురాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా పరిసర ప్రాంతాలలో ఉంటున్న ప్రజలు ఎక్కువ సంఖ్యలో ఈ బతుకమ్మ ఆట పాటలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు విశిష్ట అతిథిగా కొత్తగూడెం ఏరియా సేవా అధ్యక్షురాలు జి.మధురవాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ఫ్యామిలీ డే, బతుకమ్మ ఆటపాట వేడుకలకు అత్యధిక సంఖ్యలో హాజరైన సింగరేణి కార్మికులకు అధికారులకు, సింగరేణి కార్మిక సంఘ నాయకులకు మహిళలకు ప్రజలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ఆదేశాల మేరకు ఫ్యామిలీ డే, బతుకమ్మ ఆటపాట వేడుకలు నిర్వహించడం జరిగిందని ఈ వేడుకలలో ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో హాజరై ఆహ్లాదంగా గడపాలని ఉద్దేశంతో ఈ వేడుకలను ఏర్పాటు చేశారని అన్నారు బతుకమ్మ ఆట పాట కార్యక్రమం సందర్భంగా బతుకమ్మ ఆట పాటలతో వచ్చిన వారు సందడి చేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో బతుకమ్మలను తీసుకొచ్చిన వారికి పోటీలను నిర్వహించి వారికి బహుమతులను ఇవ్వడం జరిగింది అలాగే కొత్తగూడెం ఏరియా జిఎం కార్యాలయంలోని మహిళా ఉద్యోగులకు, సింగరేణి సేవ సమితి సభ్యులకు, లేడీస్ క్లబ్ సభ్యులకు మరియు చిన్నారులకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఐటియూసి బ్రాంచ్ సెక్రెటరీ వి.మల్లికార్జునరావు, ఐఎన్టీయూసీ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ గౌస్, కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు ఎం.వి నరసింహారావు, కొత్తగూడెం ఏరియా ఎస్ఓటు జిఎం జి.వి. కోటి రెడ్డి, డిజిఎం(పర్సనల్) జీ.వి.మోహన్ రావు, లేడీస్ క్లబ్ సెక్రెటరీ సునీత మురళి, సేవా సెక్రెటరీ వై.అనిత, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, ఇతర ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు పరిసర గ్రామ ప్రజలు,పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది, కాంటాక్ట్ కార్మికులు, ఇతర సభ్యులు పాల్గోన్నారు.

# ఇసుక లారీలతో...ఇక్కట్లు

**-ప్రాణాలు కోల్పోతున్న పశువులు**

**-కమలాపురంలో హృదయ విధారక ఘటన**

**-మనిషైనా.. పశువైనా ఇసుక లారీకి బలి కావాల్సిందేనా**

**-పట్టించుకోని అధికారులు**





మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)– ఇసుక లారీలతో ఇక్కట్లు తప్పడంలేదు. మణుగూరు అంబేద్కర్ సెంటర్ నుండి కమలాపురం మీదుగా వెళ్లే ఇసుక లారీల వల్ల నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఆదివారం కమలాపురం గ్రామంలో పిల్లల తల్లి కుక్కను ఇసుక లారీ బలి తీసుకుంది. ఒక్కసారిగా చనిపోయిన తన తల్లి కుక్క వద్దకు కుక్క పిల్లలు చేరి పాలకోసం పాకులాడుతున్న తీరు అక్కడి గ్రామస్తుల హృదయాలను కలిచి వేసింది. కుక్క స్థానంలో మనిషి ఉంటే పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు. కొద్ది రోజుల క్రితం ఓ లారీ వేగంగా వచ్చి గ్రామంలోని ఓ విద్యుత్తు స్తంభాన్ని బలంగా ఢీ కొట్టింది. అదృష్టవశాత్తు విద్యుత్తు స్తంభం విరిగి అలాగే వుంది. కరెంటు తీగలు క్రిందికి పడి ఉంటే భారీ ప్రమాదం జరిగి ఉండేది. మొన్ననే ఓ మేక .. ఆదివారం కుక్క.. ఇలా ఇసుక లారీల డ్రైవర్లు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ఉంటే అధికారులు స్పందించడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రమాదానికి ముందు ఇసుక ర్యాంపు ఎందుకు నడుపుతున్నారని ఆదివారం ర్యాంపులు ఆపాలని చెప్పామని..భద్రాచలంలో ధర్మయుద్ధం కార్యక్రమానికి వెళుతున్నామని చెప్పినప్పటికీ ర్యాంపులు ఎందుకు నడిపారని కొద్దిసేపు లారీలను నిలిపివేశారు. అనంతరం లారీలు యధావిధిగా కొనసాగాయి. కొద్దిరోజుల క్రితం ఓ లారీ డ్రైవర్ ఫుల్లుగా మద్యం సేవించి అసలు లారీని నడిపే స్థితిలో కూడా లేకపోయినా అతివేగంగా ర్యాంప్ కు వచ్చే దారిలో విద్యుత్తు సబ్ స్టేషన్ వద్ద గుంతలో చిక్కుకున్నాడు. ఆరోజు గుంతలో లారీ కూరుకుపోకపోతే భారీ ప్రమాదం జరిగేది. కనీసం లారీలను చెకింగ్ చేసి..నియంత్రించే నాధుడే కరువయ్యాడు.

# జనాభాప్రాతిపదికనా రిజర్వేషన్ అమలుచేయాలి

**-ప్రగతిశీల రాష్ట్ర సహాయ కార్యదర్శి భానుచందర్**



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)– జడ్పిటిసి, ఎంపీటీసీలు, గ్రామపంచాయతీ వార్డు సభ్యుల రిజర్వేషన్ జనాభా ప్రాతిపదికనా అమలు చేయాలని ప్రగతిశీల రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టేకులపల్లిలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జడ్పిటిసి, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీ వార్డులు జనాభా కనుగుణంగా కాకుండా, ఇష్టాను రీతిలో రిజర్వేషన్ కల్పించడం సరైనది కాదని, గత ఎన్నికల్లో ఎలా అయితే రిజర్వేషన్ కల్పించారో,ఆ ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించకపోవడం, దీని వెనక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. అదేవిధంగా రొటేషన్ పద్ధతిలో కాకుండా, జనాభా ప్రాతిపదికనా రిజర్వేషన్ కల్పించకపోవడంతో, తీవ్రమైన అభివృద్ధికి నష్టం కలిగే అవకాశం ఎక్కువగా ఉందని, వెంటనే రిజర్వేషన్ ప్రక్రియనుపరిశీలించి, తక్షణమే డ్రా పద్దతి కాకుండా, పాత పద్ధతి ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని, లేనిపక్షంలో న్యాయస్థానాన్ని అనుసరించాల్సి వస్తుందన్నారు. ఈ ప్రక్రియను సర్దుబాటు చేయాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటి కైన ప్రభుత్వం జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించాలని, లేనిపక్షంలో ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో ,దశ వారిగా ఆందోళన కార్యక్రమం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం మండల కార్యదర్శి తోటకూరి సతీష్ కుమార్, మండల అధ్యక్షులు కోడెం రవి, నాయకులు భూక్య లక్ష్మణ్, జార్జి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు, యువకులు భగత్ సింగ్ పోరాటస్ఫూర్తితో ముందుకువెళ్ళాలి

**-విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి**



జూలూరుపాడు, సూర్య(మేజర్‌న్యూస్)–మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 118వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం విద్యార్థి,యువ జన సంఘాల నాయకులు మాట్లాడుతూ భగత్ సింగ్ స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో ఆంగ్లేయుల పాలనను తీవ్రంగా వ్యతిరేకించారని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సాధనే ధ్యేయంగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన భగత్ సింగ్ స్వాతంత్ర్య అనంతరం కుల,మతాలకు అతీతంగా ధనిక,పేద తారతమ్యాలు లేని సమసమాజ స్థాపన కోసం భగత్ సింగ్ కలలు కన్నాడన్నారు. 23 ఏళ్ల వయస్సులో దేశం కొరకు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా స్వాతంత్రోద్యమంలో భగత్ సింగ్ పాల్గొన్నారని పేర్కొన్నారు. నేటి యువత భగత్ సింగ్ పోరాటపటి మను స్ఫూర్తిగా తీసుకొని జీవితంలో గొప్ప లక్ష్యాలను ఎంచుకొని ఉన్నత స్థాయిలో నిలవాలని విద్యార్థి సంఘాల నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కె చాంద్ పాషా, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వనమల చంద్రరావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోత్ వంశీ, బానోత్ మధు, పవన్ కుమార్, పృధ్విరాజ్, పవన్, రామ్, గణేష్, సుమన్, సతీష్, రాము ,భద్రం వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



# పెద్దమ్మగుడిలో వైభవంగా 7వ రోజు అమ్మవారి ఉత్సవాలు

**– శ్రీ చండీదేవి అలంకారములో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు**







పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని కేశవాపురం, జగన్నాథపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి)లో ఈనెల 22న ప్రారంభమైయ్యాయి.దీనిలో భాగంగా శ్రీ దేవి శరన్నవరాత్సవాలలో భాగంగా 7వ రోజున ఋత్వికులు, దేవస్థాన అర్చకులచే ఉదయం ప్రాతః కాలార్చన, శ్రీలక్ష్మీగణపతి అనుష్టానములు, వేదపారాయణ, నవగ్రహజపములు, శ్రీ సూక్త మన్య సూక్తపారాయణములు, సప్తశతి పారాయణము, శ్రీచక్రార్చన, సూర్య నమస్కారములు, మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకము, రుద్రహెూమం నిర్వహించారు. ఉదయం “నవగ్రహపూజలు” నిర్వహించనైనది. ఆదివారం సందర్భంగా అధికసంఖ్యలో భక్తులు, భవానీలుఅమ్మవారిని దర్శించుకొని తమ మొక్కులను చెల్లించుని, తీర్ధప్రసాదములను స్వీకరించారు. మధ్యాహ్నం 2 గం నుండి “చండీహెూమం”, “లక్షకుంకుమార్చన” కార్యక్రమమం నిర్వహించబడినది. దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చీకటి కార్తీక్, అడుసుమిల్లి సాయిబాబా, పెండ్లి పెండ్లి రామిరెడ్డి, ధర్మరాజుల నాగేశ్వరరావు, చెవుగాని పాపారావు, చెరుకూర శేఖర్ బాబు, బాబు,దు దుగ్గిరాల సుధాకర్, శనిగారపు శ్రీనివాసరావు, భూక్యా గిరిప్రసాద్, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

**–పెద్దమ్మతల్లిని దర్శించుకున్న సహాయ కమీషనర్**

శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)కి దేవాదాయ ధర్మాదాయ ఖమ్మం జిల్లా సహాయ కమీషనర్, మేడారం కార్యనిర్వహణాధికారి ఎం. వీరస్వామి విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేకపూజలు చేసారు. పూజల అనంతరం వారికి దేవస్థాన అర్చకులు ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్ర ప్రసాదమును అందజేశారు.

**–7వ రోజు “చండీదేవి” అలంకరణలో అమ్మవారు**

సాయంత్రం నీరాజన మంత్రపుష్పం, తీర్ధప్రసాద వితరణ అనంతరం రాత్రి 8–00 గంటలకు కిన్నెర కళాసమితి వి. కొండల్రావు బృందం, పాల్వంచ వారిచే భక్తి గీతాల కార్యక్రమం నిర్వహించబడును. సోమవారము మూలనక్షత్రం ను పురస్కరించుకొని “సామూహిక “హిక అక్షరాభ్యాసములు” నిర్వహించబడును. ఉత్సవాల్లో 8వ రోజు అమ్మవారు “శ్రీ సరస్వతిదేవి అలంకరణ” లో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

**–ఈ నెల 30 న ఆలయంలో టెండర్ కం–బహిరంగ వేలములు**

శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) లో ఈనెల 30వ తేదీన ఉదయం 11.00 గం॥ల నుండి దేవస్థానమునకు చెందిన కొత్త కాంప్లెక్స్ లోని షాపు–1,2,3 లను, పాత కాంప్లెక్స్లోని షాపు నెం–01, 03, 04, భక్తులు సమర్పించిన చీరలు ప్రోగుచేసుకునే లైసెన్సుహక్కు, పూలు, పూలదండలు అమ్ముకొనుహక్కు లీజులు హక్కులు పొందుటకు దేవస్థానం తరపున ప్రోగుచేసిన చీరలు, స్క్రాప్ అమ్మకమునకు సీల్డ్ టెండర్–కం–బహిరంగ వేలం నిర్వహించబడును. ఇతర వివరములకు దేవస్థాన కార్యాలయములో సంప్రదించాలని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్.రజనీకుమారి తెలిపారు.

# కార్పొరేట్ ఏరియా సివిల్ డిపార్ట్మెంట్లో వెన్నముద్దల బతుకమ్మ సంబరాలు..





కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)– అమ్మవారి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆరవ రోజు సాయంత్రం ఆలయ ప్రాంగణంలోని మైదానంలో కార్మికుల కుటుంబ సభ్యులతో మహిళలతో వెన్నెముద్దల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది . తెలంగాణలో అత్యంత వైభవంగా జరుపుకునే అతిపెద్ద పండుగ బతుకమ్మ పండుగ అని ఎస్ ఈ రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమానికి సివిల్ ఎస్ ఈ రాజేంద్రప్రసాద్, ఏఈ సివిల్ కరుణాకర్ రెడ్డి, ఏ ఈ సివిల్ క్రాంతి కుమార్, జేఈసీవిల్ సాంబశివరావు, సీనియర్ సూపర్వైజర్ నజముద్దీన్, జీడి రమేష్, పీవీవి సత్యనారాయణ, మొయ్య సూర్యనారాయణ, మాజీ కౌన్సిలర్ బండారు రుక్మాంగదర్, కనుకుంట్ల శ్రీనివాస్, బొంతల శ్రీనివాస్, కాపు మధు, కిరణ్ కుమార్, సూరపనేని భాస్కర్, సోమశేఖర్, కొబ్బరి పాషా, జలాల్, మాలోత్ రాములు, మహిళలు పి అనంతలక్ష్మి, మోయ రజిత, కనుకుంట్ల పార్వతి, మునిగ సుజాత, వరాల రాజ్యలక్ష్మి, సంధ్య, విజయలక్ష్మి, నిర్మల, విద్యానగర్ కాలనీ కోలాట బృందం, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక జడ్పీటీసీ, ఎంపీటీసీ రిజర్వేషన్ లలో షెడ్యూల్ కులాల కు తీవ్ర అన్యాయం

**–మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పూల. రవీందర్.**



కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్న్యూస్)–భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో స్థానిక జడ్పీటీసీ, ఎంపీటీసీ రిజర్వేషన్ ప్రక్రియలో బీసీల రిజర్వేషన్ల విషయంలో 2024 లో చెపట్టిన కులగణన ఆధారంగా 42% ఇస్తే, ఎస్సి లకు మాత్రం 2011జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్ కేటాయించడం దుర్మార్గమని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పూల రవీందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్ సి లకు ఉన్న 15%రిజర్వేషన్ ప్రకటించిన స్థానిక రిజర్వేషన్ లలో కనపడలేదని, జిల్లా మొత్తం 22 జడ్పీటీసీ లకు గాను 1జడ్పీటీసీ, ఎంపీపీ అయితే అసలే లేదన్నారు. జిల్లా మొత్తం 233 ఎంపీటీసీ లకు గాను 5 ఎంపీటీసీ లు కేటాయించడం ఏ ప్రాధిపదికనా చేసారో చెప్పాలని డిమాండ్ చేసారు. భారత రాజ్యాంగం ఒకరికి ఒకలా... ఇంకొకరికి ఇంకోలా ఉండదని అందరికి సమానమే అని కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎలక్షన్ లలో ఓటమి భయంతో ఇటువంటి కుట్రలు పన్నుతున్నదని ఆరోపించారు. ప్రజలందరూ గమనిస్తున్నారని ఇకనైనా షెడ్యూల్ కులాలు విషయం లో ప్రభుత్వం ఆలోచన చేయాలని లేని పక్షంలో స్థానిక ఎలక్షన్ లలో కాంగ్రెస్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.

# ధర్మ యుద్ధ సభకు భారీగా తరలిన మండల ఆదివాసీలు



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)– మండల పరిధిలోని ఆదివాసీ గిరిజన గ్రామాల ప్రజలు ఆదివారం భద్రాచలం పట్టణంలో జరిగిన ఆదివాసీ ధర్మాయుద్ధ సభకు భారీగా తరలివెళ్లారు.గ్రామాల కూడళ్ళ వద్దకు చేరుకొని ఆదివాసి జెండా ఊపి ర్యాలీగా బయలుదేరారు. తమకు రాజ్యాంగం కల్పించిన హక్కులను, ఆత్మగౌరవాన్ని తెలియపరిచేందుకు సభలో పాల్గొనేందుకు వెళుతున్నామని, తమకు చెందాల్సిన హక్కులను కాల రాయాలని చూస్తే చూస్తూ ఊరుకోమని ఆదివాసి సంఘాల నాయకులు పేర్కొన్నారు. భద్రాచలం సభకు మండల పరిధిలోని గిరిజన గ్రామాల ఆదివాసి ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు, యువత, మహిళలు అధిక సంఖ్యలోవాహనాల ద్వారా చేరుకుని పాల్గొన్నారు.

# మందంపల్లి ప్రసాద్ రావు సేవలు అమూల్యమైనవి

**–టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగా సీతారాములు**



పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్) మండల పరిధిలోని పెద్దమ్మ తల్లి గుడి వద్ద సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన మదంపల్లి ప్రసాదరావు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ గా ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భంగా ఏర్పాటు చేసిన ఉద్యోగ విరమణ అభినందన సభలో టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగా సీతారాములు పాల్గొని ఆయన మాట్లాడుతూ పోలీస్ జాబ్ చాలా కష్టమైనప్పటికీ ఎంతో ఓర్పు , సహనంతో పనిచేసి ఉద్యోగురీత్యా , ప్రజల నుండి మంచి పేరు తెచ్చుకున్నారని ఆయన సేవలను కొనియాడుతూ , ఆయన శేష జీవితం సుఖ సంతోషాలతో కుటుంబ సమేతంగా ఆరోగ్యంగా ఉండాలని అయన ఆకాంక్షించారు . అనంతరం వారి మనవడు భవదీప్ పంచికట్టు వేడుకలలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు .

# కరూర్ రోడ్ షోలో మరణించిన వారికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసిన రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీామ్ ఖురేషి.



కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)– తమిళనాడులోని కరూర్ టీవీకె పార్టీ చీఫ్ విజయ్ ప్రచార సభలో శనివారం జరిగిన తొక్కిశాలాట ఘటన తీవ్ర దిగ్భ్రాంతి గురి చేసిందని రాష్ట్ర మైనార్టీ నాయకులు డా.నయీామ్ ఖురేషి ఒక ప్రకటనలో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తమిళ వెంట్రి కలగం పార్టీ అధినేత నటుడు విజయ్ కరూర్ లో నిర్వహించి రోడ్ షో కు నాలుగు గంటలు ఆలస్యంగా రావటంతో అధిక సంఖ్యలో అభిమానులు కదిలి రావడం తో ఘోర తొక్కిసలాట జరిగిందని తెలిపారు. ఈ తొక్కిసలాటాలో మహిళలు, చిన్నారులుతో కలిపి 40 మంది మృతి చెందడం చాలా బాధాకరమని వారి ఆత్మకు శాంతి చేకూరాలని మృతల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.